


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 20-01-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 111 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## నేతాజీ జయంతి ఇక పరాక్రమ్ దివస్



న్యూఢిల్లీ: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఈ ఏడాది నుంచి పరాక్రమ్ దివస్‌గా జరపాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకే కేంద్ర సాంస్కృతిక శాఖ అధికారిక ప్రకటన జారీ చేసింది. ఈ నెల 23న నేతాజీ 125వ జయంతిని ప్రభుత్వం ఘనంగా నిర్వహించనుంది. ప్రజలందరు కూడా ఘనంగా ఈ వేడుకలు జరుపుకోవాలని గత డిసెంబర్ 21న ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర పోషించిన నేతాజీ.. 1897, జనవరి 23న ఒడిశాలోని కటక్‌లో జన్మించారు. ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి బ్రిటీషర్లపై పోరాడారు. అయితే ఆయన మరణంపై ఇప్పటికీ వివాదం కొనసాగుతూనే ఉంది. 1945, ఆగస్ట్ 18న తైపీలో జరిగిన విమాన ప్రమాదంలో బోస్ మరణించారని 2017లో ఓ ఆర్టీఐ ప్రశ్నకు కేంద్రం సమాధానమిచ్చింది.

## లబ్ధిదారుల ఎంపికపై దృష్టి సారించాలి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



తాడేపల్లి: వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, జగనన్న తోడు పథకాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ పథకాల్లో రుణాల మంజూరును మార్చిలోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపికపై మరింత దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మంగళవారం నాడు ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంచి వ్యవస్థ ఎప్పటికీ కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

రెండో విడత చేయూత అందించే సమయానికి మరింత మంది సంక్షేమ పథకాల్లో వచ్చేట్లు చూడాలని సూచించారు. పశువులకు సంబంధించి పూర్తి హెల్త్‌కార్డులను కొనసాగించాలన్నారు. పశువుల ఆస్పత్రులను నాడు-నేడు తరహాలో ఆధునీకరించాలని తెలిపారు. అన్ని సేవలు ఆర్బీకేల్లో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పశుసంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అధికారులు ప్రతిపాదనలు పంపగా వాటిని సీఎం జగన్ ఆమోదించారు.

## నంబర్ 1 గా టీమిండియా

### ఐసీసీ వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్‌లో సత్తా చాటిన భారత్



బ్రిస్బేన్: బోర్డర్ గావస్కర్ ట్రోఫీని సొంతం చేసుకున్న టీమిండియా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో సత్తా చాటింది. ఆస్ట్రేలియాను సొంతగడ్డపై మట్టి కరిపించిన భారత జట్టు ఐసీసీ వరల్డ్ టెస్టు చాంపియన్ షిప్‌లో అగ్రస్థానంలో నిలిచింది. గబ్బా టెస్టులో విజయంతో 430 పాయింట్లు సాధించి పాయింట్ల పట్టికలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. భారత్ తర్వాత న్యూజిలాండ్ (420), ఆస్ట్రేలియా(332) వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

ఇక ఆసీస్‌తో జరిగిన నాలుగో టెస్టులో సంచలన విజయం సాధించిన టీమిండియా(117.65) ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో రెండోస్థానంలో

తరువాయి 2లో..

**ICC WORLD TEST CHAMPIONSHIP POINTS TABLE**

| | శాతం | పాయింట్స్ | సిరీస్ | మ్యాచ్‌లు: గెలిచినవి | ఓడినవి | డ్రా |
|---|---|---|---|---|---|---|
| ఇండియా | 71.7 | 430 | 5 | 9 | 3 | 1 |
| న్యూజిలాండ్ | 70.0 | 420 | 5 | 7 | 4 | 0 |
| ఆస్ట్రేలియా | 69.2 | 332 | 4 | 8 | 4 | 2 |
| ఇంగ్లండ్ | 65.2 | 352 | 5* | 9 | 4 | 3 |
| సౌత్ ఆఫ్రికా | 40.0 | 144 | 3 | 3 | 6 | 0 |
| పాకిస్తాన్ | 30.7 | 166 | 4.5 | 2 | 5 | 3 |
| శ్రీలంక | 19.0 | 80 | 4* | 1 | 5 | 1 |
| వెస్టిండీస్ | 11.1 | 40 | 3 | 1 | 6 | 0 |
| బంగ్లాదేశ్ | 0.0 | 0 | 1.5 | 0 | 3 | 0 |

ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (2019-2021)

## ‘ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించబోతున్నాం’



### మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి

విజయనగరం : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చాక రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అన్నారు. మార్గాలు అన్వేషించి భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా వ్యవస్థ రూపొందించాలని సీఎం జగన్ ఎప్పుడూ కోరుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో మంత్రి మాట్లాడుతూ.. పరిశ్రమలు రావాలంటే సులభమే కానీ కాలుష్యంతో కూడిన పరిశ్రమలు వస్తే అది అభివృద్ధికి దోహదపడదని అన్నారు. ఇదే సీఎం ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. కాలుష్యంతో కూడిన పరిశ్రమలు రాష్ట్రానికి వద్దని సీఎం వైఎస్ జగన్ చెబుతుంటారని తెలిపారు. నాడు నేడు కార్యక్రమం చూస్తే సీఎం విజన్ అర్థమైపోతుందని మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి స్పష్టం చేశారు. చదవండి: కర్నూలు ఎయిర్‌పోర్టుకు డీజీసీఏ అనుమతులు

మంచి విద్యార్థులను తయారు చేస్తే చాలని, వారిలో ఓ పారిశ్రామికవేత్తకు ఉన్న లక్షణాలు అలవడతాయని పేర్కొన్నారు. మూడు ప్రాథమిక అంశాలు విద్యా,

తరువాయి 2లో..

## ఎమ్మెల్సీగా పోతుల సునీత ఏకగ్రీవం



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఖాళీ అయిన స్థానానికి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోతుల సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమె దాఖలు చేసిన నామినేషన్‌ను ఎన్నికల అధికారులు ఆమోదించారు. అయితే ఈ స్థానానికి ఒక్క నామినేషన్ మాత్రమే రావడంతో సునీత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి 21న అధికారిక ప్రకటన వెలువడనుంది.

## పంచాయతీ ఎన్నికల తీర్పు రిజర్వు




అమరావతి: పంచాయతీ ఎన్నికలపై విచారణ ముగించిన హైకోర్టు సీజే జస్టిస్ ఏకే గోస్వామి, జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. ఎన్నికల ప్రక్రియను నిలిపివేస్తూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ హైకోర్టును ఆశ్రయించగా...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్నికల కమిషన్ వాదనలు వినిపించాయి. ఈకేసులో ఉపాధ్యాయులు, ఉద్యోగుల తరపున దాఖలైన ఇంప్లీడ్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. నిన్నటి వాదనలకు కొనసాగింపుగా ఇవాళ కూడా విచారణ జరిగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్‌ఈసీ) తరపున సీనియర్ న్యాయవాది బి.ఆదినారాయణరావు పలు కీలక అంశాలను విచారణ సందర్భంగా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో కొవిడ్ ఆంక్షల సడలింపు క్రమంగా పెరుగుతోందని, ఆంక్షల సడలింపులో ఐదో దశలో ఉన్నామని వివరించారు. కరోనా నిబంధనలు పాటిస్తూనే ఎవరి కార్యకలాపాలు వారు చేసుకుంటున్నారని, రాష్ట్రంలో కరోనా క్రమేపీ తగ్గుతోందన్నారు. ఈ తరుణంలో ఎన్నికలు నిర్వహించటానికి ఉన్న అడ్డంకులు ఏమిటో అర్థం కావడం లేదని ప్రస్తావించారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని ఎస్‌ఈసీ ప్రయత్నిస్తోంది తప్ప మరో ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. ఎన్నికలు నిర్వహిస్తే వ్యాక్సినేషన్‌కు ఎలాంటి ఇబ్బందీ ఉండదని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నిలపై హైకోర్టు ఎలాంటి తీర్పు వెలువరిస్తుందోనని రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## వారి కుట్రలను భగ్నం చేయండి

### ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్



అమరావతి : దేవాలయాలపై దాడులు, కేసుల ఛేదన, అరెస్టులు వంటి అంశాలపై ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్ జిల్లాల ఎస్పీలు, కమిషనర్లతో వెబినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ. . కొంత మంది ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దాడులను తిప్పికొట్టాలని పేర్కొన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే వారి కుట్రలు భగ్నం చేయాలన, ఇందుకు ఏపీ డీజీపీ విలేజ్ కమిటీల సేవలను వినియోగించుకుని మందుకు సాగాలని పేర్కొన్నారు. ఆలయాల పరిరక్షణకు ప్రజల సమన్వయంతో ముందుకు వెళ్లాలని, మత విద్వేషాలు రెచ్చగొట్టే మీడియా, సోషల్ మీడియాపై చర్యలు తీసుకోవాలని వివరించారు. ఆలయాలపై


తరువాయి 2లో..

## గవర్నర్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

### పంచాయతీ ఎన్నికలు వాయిదా వేయాలని విజ్ఞప్తి

విజయవాడ : రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ కరోనా టీకాలు వేసేంత వరకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ వాయిదా వేయించాలని ఉద్యోగ సంఘాలు గవర్నర్‌కు విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు నాలుగు ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధుల బృందం రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను కలిసి వినతిపత్రం అందజేశాయి. రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఏపీ అమరావతి ఐకాస ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు నేతృత్వంలో పోలీసు సంఘం, ఉపాధ్యాయ సంఘంతోపాటు మరికొన్ని సంఘాలు సంయుక్తంగా ఏడు పేజీల వినతిపత్రాన్ని గవర్నర్‌కు అందజేశారు. ప్రస్తుతం టీకాల ప్రక్రియ మొదలైందని.. ఎన్నికల విధుల్లో పాల్గొనాల్సిన ఉద్యోగులందరికీ రెండు దశలు టీకాలు అందేంత వరకు ఎన్నికలు నిలిపివేయించాలని

తరువాయి 2లో..





# 21న రేషన్ సరుకుల రవాణా ట్రక్కుల పంపిణీ



శ్రీకాకుళం : రేషన్ సరుకుల రవాణా ట్రక్కుల పంపిణీ కార్యక్రమం ఈ నెల 21న జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె నివాస్ తెలిపారు. రవాణా ట్రక్కుల పంపిణీ జరగనున్న కోడి రామమూర్తి స్టేడియంను మంగళవారం ఉదయం జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రవాణా ట్రక్కుల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతుందని చెప్పారు. ఉదయం11 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. జిల్లాలో 530 ట్రక్కులను పంపిణీ జరుగుతుందని, వాహనాలు ఆర్.టి.సి కాంప్లెక్స్, బలగ, రిమ్స్ రహదారి గుండా వాహనాలు ఊరేగింపుగా వెళ్ళి అర్ట్స్ కళాశాల మీదుగా మరల కోడి రామమూర్తి స్టేడియం చేరుకుంటాయని ఆయన వివరించారు. రవాణా ట్రక్కులతో ఫిబ్రవరి 1వ తేదీ నుండి రేషన్ సరుకులు ఇంటింటికి పంపిణీ జరుగుతుందని తెలిపారు. 21వ తేదీన ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం 22, 23 తేదీల్లో సంబంధింత మండలాల తహాశీల్దార్లు, ఎంపిడిఓల పర్యవేక్షణలో మండలాలకు చేరుకుంటుంది చెప్పారు. 27 నుండి 30వ తేదీ వరకు మండలాల్లో రూట్లను పరిశీలించి అవగాహన పొందుతారని తెలిపారు. ఇప్పటికే ట్రయల్ రన్ జరుగుతుందని అన్నారు. 20వ తేదీన వాహన లబ్ధిదారులకు ఉదయం 9 గంటల నుండి జిల్లా పరిషత్ లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో 530 వాహనాలకు గాను 4 వందల మంది బిసి, 14 మంది ఓబీసీ లబ్ధిదారులు, 72 మంది ఎస్సీ, 43 మంది ఎస్టీ, ఒక మైనారిటీ లబ్దిదారు ఉన్నారని వివరించారు. జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఒక రవాణా వాహనం రోజుకు 90 గృహాలకు రేషన్ సరఫరా చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఒక వాహనాన్ని 2 చౌక దుకాణాలు, ఒక గ్రామ సచివాలయానికి అనుసంధానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఒక వాహనం సరాసరిన 18 రోజుల పాటు పనిచేయనుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఐ కిషోర్, డిఎస్పీ సి హెచ్ జీవికె ప్రసాద్, బిసి కార్పొరేషన్ ఇడి జి.రాజారావు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి కె.రామారావు, డిఎస్ఓ డి.వి.రమణ, పౌర సరఫరాల సంస్థ డిఎం ఏ.కృష్ణారావు, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ పి.నల్లనయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి సి.హెచ్.కృపావరం, ఉద్యాన సహాయ సంచాలకులు ఆర్.వి.వి.ప్రసాద్, గృహ నిర్మాణ సంస్థ పిడి టి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## నంబర్ 1 గా టీమిండియా

నిలిచింది. ఆసీస్(113 పాయింట్లు)ను వెనక్కి నెట్టి ద్వితీయ స్థానాన్ని సొంతం చేసుకుంది. కాగా పాకిస్తాన్‌తో ఇటీవల జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 2-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసిన న్యూజిలాండ్(118.44) ప్రథమ స్థానంలో కొనసాగు తోంది. ఇక నాలుగో టెస్టులో ఆస్ట్రేలియా విధించిన 328 పరుగుల విజయ లక్ష్యాన్ని అనూహ్య రీతిలో ఛేదించిన భారత్ అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.

## 'ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించబోతున్నాం'

ఉపాధి, ఆరోగ్యంపైన ఎక్కువ దృష్ట పెడితే భవిష్యత్తులో అభివృద్ధిని చూడనవసరం లేదన్నది తమ ఉద్దేశ్యమన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆ దిశగానే వెళ్తూ ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించబోతున్నామని తెలిపారు. పరిశ్రమలకు రాయితీలు అవసరమే కానీ పాత విధానంలో ఇస్తే సరికాదన్నది తమ అభిప్రాయమని, 97 వేల ఎంఎస్ఎంఈ లకు 11 వందల కోట్లు రాయితీ రూపేనా ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఎంఎస్ఎంఈలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. మేరిటైమ్ బోర్డును స్థాపించి పోర్టు, హార్బర్‌లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రోడ్ బ్రిడ్జ్ కనెక్టివిటీలను బలోపేతం చేస్తున్నామని, వ్యాపార రంగాన్ని మరిత సులభతరం చేస్తున్నామని పేర్కొన్నారు.

## వారి కుట్రలను భగ్నం చేయండి

దాడుల్లో రాజకీయ దురుద్దేశాలు బయట పడుతున్నాయని, దానిపై ప్రత్యేక దృష్టిపెట్టి తప్పు చేసిన వారు ఎంతటివారైనా వదలొద్దని తెలిపారు. ఆధారాలతో సహా నిందితులను పట్టుకోవాలని, దాడులపై ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని పేర్కొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

ఉద్యోగ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఎన్నో విపత్తులను ఉద్యోగులు ఎదుర్కొన్నారని కానీ, ప్రస్తుతం కరోనా వైరస్ యావత్తు ప్రపంచాన్ని గడగడలాడించిన తరుణంలో తమ ప్రాణాలను కాపాడాలని కోరినట్లు సంఘాల నేతలు పేర్కొన్నారు.

## అయోధ్య రామ మందిర నిర్మాణంనకు లక్ష నిధిని సమర్పించిన కె ఎన్ ఆర్



గాజువాక: అయోధ్య శ్రీరామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్టీ శ్రీ శ్రీ విశ్వ ప్రశన్నా తీర్థ స్వామీజీ జగద్గురు మాద్వాచార్య సమస్థ కు రూ. 1 లక్ష 8 రూపాయలు నిధిని చెక్కు ద్వారా బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అందజేశారు. పెజవర మాతా పీఠాధిపతులు అయోధ్య శ్రీ రామజన్మభూమి ఆలయ ట్రస్ట్ లో ధక్షిణ భారతదేశ ఏకైక కమిటీ సభ్యులు శ్రీ విశ్వ ప్రసన్నా తీర్థ స్వామీజీ జగద్గురు మాధ్వాచార్య సమస్థ (ఉడిపి కర్నాటక) స్వామీజీ, అయోధ్య రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టీ, ఎమ్మెల్సీ శ్రీ పి.వి.ఎన్ మాధవ్ సమక్షంలో గాజువాక నియోజకవర్గ కన్వీనర్ డా.కరణంరెడ్డి నరసింగరావు కలసి అయోధ్య రామజన్మభూమి నూతన ఆలయానికి నిది సమర్పణ లో బాగంగా 1 లక్షా 8 రూపాయలు చెక్కను అందించి స్వామీజీ చేతులమీదుగా రసీదు తీసుకున్నారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో కె ఎన్ ఆర్ మాట్లాడుతూ రామ మందిర నిర్మాణానికి తన వంతు నిధి సమర్పించే అవకాశం రావడం ఇది నా పూర్వజన్మ శుక్రుతమని కే.ఎన్.ఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ ప్రచారక్ గోపి గారు,కృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**-జె.సి సుమిత్ కుమార్ -**



శ్రీకాకుళం : జిల్లాలో రేషన్ డీలర్లు సరుకులను సకాలంలో కార్డుదారులకు అందజేయాలని, అలాగే డీలర్లు లేవనెత్తిన సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి వీలైనంత వరకు పరిష్కరించేందుకు కృషిచేస్తామని సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జె.సి అధ్యక్షతన శ్రీకాకుళం జిల్లా రేషన్ డీలర్ల సమస్యలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జె.సి మాట్లాడుతూ జిల్లాలోని రేషన్ డీలర్లు లేవనెత్తిన స్టాక్ బ్యాలెన్స్ కు, ఇ-పాస్ లోని బ్యాలెన్స్ కు వ్యత్యాసానికి గల కారణాలను పరిశీలిస్తామని చెప్పారు. అలాగే వాలంటీర్ల పొరపాట్ల వలన డీలర్లకు అన్యాయం జరుగుతుందనే విషయమై పరిశీలిస్తామని అన్నారు. జిల్లాలో నిజాయితీగా పనిచేసే డీలర్లను అభినందిస్తూనే , తప్పుడు లెక్కలు చూపే డీలర్లపై చర్యలు తప్పవని స్పష్టం చేసారు. రేషన్ డీలర్లు ప్రజలకు ఇబ్బంది కలగకుండా సకాలంలో రేషన్ సరుకులు పంపిణీ అయ్యేలా చర్యలు చేపట్టాలని, డీలర్ల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి ప్రభుత్వ నిర్ణయం మేరకు వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎ.కృష్ణారావు, జిల్లా పౌర సరఫరాల అధికారి డి.వి.రమణ , శ్రీకాకుళం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్.సూర్యారావు, ప్రధాన కార్యదర్శి ఎన్.రవికుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి వి.భాస్కరరావు, కోశాధికారి కె.సత్యనారాయణ, డీలర్లు గంగు శిమ్మయ్య, వై.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో నాలుగో రోజు ముమ్మరంగా వ్యాక్సినేషన్



విజయవాడ: కరోనా విరుగుడుగా వ్యాక్సినేషన్ ప్రక్రియ ఆంధ్రప్రదేశ్‌లో ముమ్మరంగా సాగుతోంది. మంగళవారం నాలుగో రోజు వ్యాక్సినేషన్ ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా 332 కేంద్రాలలో కోవిడ్ టీకా వేస్తున్నారు. వ్యాక్సినేషన్‌లో భాగంగా మూడో రోజు కోవిడ్ టీకా వేసుకున్న వారి సంఖ్య 14,606. మూడు రోజులలో వ్యాక్సినేషన్ వేయించుకున్న వారి మొత్తం సంఖ్య 46,755. వ్యాక్సినేషన్ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ ముందుస్థానంలో ఉంది. వారంలో నాలుగు రోజుల పాటు వ్యాక్సినేషన్ వేస్తున్నారు.

వ్యాక్సినేషన్ విజయవంతంగా కొనసాగుతోంది. ముందుగా కరోనా వారియర్స్‌గా ఉన్న వైద్యులు, వైద్య సిబ్బందితో పాటు పారిశుధ్ద్య కార్మికులకు టీకాలు వేస్తున్న విషయం తెలిసిందే. టీకాల పంపిణీని సీఎం జగన్ మోహన్ రెడ్డి వేగవంతమయ్యేలా ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తూ పర్యవేక్షిస్తున్నారు.

మూడో రోజు జిల్లాల వారీగా వ్యాక్సిన్ వేసుకున్న వారి సంఖ్య

| | |
|---|---|
| అనంతపురము | 1,276 |
| చిత్తూరు | 976 |
| తూర్పుగోదావరి | 1,923 |
| గుంటూరు | 1,490 |
| కృష్ణా | 473 |
| కర్నూలు | 860 |
| ప్రకాశం | 1,017 |
| నెల్లూరు | 1,847 |
| శ్రీకాకుళం | 1,193 |
| విశాఖపట్నం | 1,474 |
| విజయనగరం | 781 |
| పశ్చిమగోదావరి | 459 |
| వైఎస్సార్ కడప | 837 |

## పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో భారీ వాక్తాన్ కార్యక్రమం



శ్రీకాకుళం : 32వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో భారీ వాక్తాన్ కార్యక్రమం స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల వద్ద ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (క్రైమ్) వి.పి.విఠలేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని వాక్తాన్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రస్తుతం 32వ జాతీయ రహదారి భద్రత మాసోత్సావాలను నిర్వహించు కుంటున్నామని, జిల్లాలో ఏ ఒక్కరూ వాహన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోకూడదనేదే దీని ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. ద్విచక్ర , త్రిచక్ర, కార్లు మరియు బారీ వాహనాలు నడిపే డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలను నడపరాదని పేర్కొన్నారు. తద్వారా ప్రమాదాలు జరిగి వారితో పాటు వారి కుటుంబాలు కూడా రోడ్డున పడతాయనే విషయాన్ని గుర్తెరగాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించడం వలన ఎటువంటి ప్రమాదాలు జరగవని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించడం వలన తమతో పాటు తమ కుటుంబానికి మంచి రక్షణ కవచంగా నిలుస్తుందని చెప్పారు. ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ వారికి వాహనాలు ఇవ్వరాదని సూచించారు. తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, అంతేకాకుండా భారీమొత్తంలో అపరాధ రుసుము చెల్లించాల్సిన అవసరం ఉండబోదని తెలిపారు.

ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ స్థానిక ఏడు రోడ్ల కూడలి వరకు కొనసాగింది. ర్యాలీ అనంతరం 2019 సం.లో జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ పొందిన అప్పల రాజు, కబాడ్డీ పోటీలలో గోల్డ్ మెడల్ పొందిన హేమ మరియు ఈశ్వరరావు తదితరులకు జ్ఞాపికలు ఇచ్చి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డి.ఎస్.పి ప్రసాదరావు, నగరపాలక సంస్థ కమీషనర్ పి.నల్లనయ్య, వన్ టౌన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సి.అంబేద్కర్, టు టౌన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ పి.వి.రమణ, జిల్లా చీఫ్ కోచ్ బి.శ్రీనివాసకుమార్, సీనియర్ పాత్రికేయులు యస్.జోగినాయుడు, పోలీసు సిబ్బంది, విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖను తీర్చి దిద్దండి

**- జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన**




విశాఖపట్నం : జాతీయ స్థాయిలో జనవరి నుండి మార్చి వరకు దేశంలోని అన్ని నగరాలు స్వచ్ఛ సర్వేక్షణ్ - 2021లో పాల్గొని పోటీపడుతున్నాయని అందుకు మన విశాఖ నగరం అన్ని ఏర్పాట్లుతో సర్వ సిద్ధంగా ఉండాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన అన్నారు. మంగళ వారం వి.ఎం.ఆర్.డి.ఎ చిల్డ్రన్ ఎరీనా థియేటర్ లో జోనల్ కమిషనర్లు స్థాయి నుండి వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శి స్థాయి వరకు స్వచ్ఛ సర్వేక్షణ్ - 2021 సన్నద్ధం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాలిడ్ వెస్ట్ నియమ నిబంధనలకు అనుగుణంగా, నగరంలో ప్లాస్టిక్ వినియోగానికి అడ్డు కట్ట వేయాలని, విశాఖను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడానికి అందరూ నడుం బిగించాలని అధికారులను కోరారు. 2021 సంవత్సరంలో జరుగుచున్న స్వచ్ఛ సర్వేక్షణ్ కు అధికారులు, సిబ్బంది సంయుక్తంగా ఒక ప్రణాళిక ప్రకారం సిద్ధంగా ఉండాలన్నారు. సర్వేక్షణ్ లో సర్వే బృందం ఏ ఏ అంశాలపై తనిఖీ చేస్తారో అందుకు కావలసిన జాబితాను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఈ సంవత్సరంలో జరుగబోతున్న స్వచ్ఛ సర్వేక్షణ్ పై ప్రజలకు అవగాహనా కార్యక్రమం చేపట్టాలని, నగరంలో ఉన్న రెసిడెన్షియల్ వెల్ఫేర్ సంఘాలు, ఎన్.జి.ఓ.లు, వార్డు శానిటరీ కార్యదర్శులు ద్వారా ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని పారిశుద్ధ్య విభాగపు అధికారులను ఆదేశించారు. స్వచ్ఛతా యాప్ వినియోగం, సిటిజన్ ఫీడ్ బ్యాక్ లపై ప్రత్యేక అధికారులు ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. తడి చెత్త, పొడి చెత్త మరియు ప్రమాదకరమైన చెత్త ఎంత వస్తుందో, వాటిని నిర్వహించే ప్రక్రియ అలాగే టాయిలెట్ల నిర్వహణ గురించి సర్వే బృందానికి తెలపాలన్నారు. అన్ని టాయిలెట్లలో నిబంధనల ప్రకారం సామగ్రీలు ఉండే విధంగా చూడాలన్నారు. రోడ్లు ఇరువైపుల భవన నిర్మాణ మరియు కూల్చివేసిన వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, అన్ని బల్క్ వేస్ట్ జనరేటర్లు వద్ద అక్కడకక్కడే సేంద్రీయ ఎరువు తయారు చేసే విధంగా చూడాలని, డంపర్, గార్బేజ్ బిన్నులను, లిట్టర్ బిన్నులను శుభ్రంగా ఉంచాలని, రోడ్లు, కాలువలు నిరంతరం శుభ్రం చేయాలని, సర్వే బృందం వెళ్ళిన ప్రతీ చోటు కాలువలు, రోడ్లు శుభ్రంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని ఏ.ఎం.ఓ.హెచ్.లను ఆదేశించారు. పారిశుధ్య కార్మికులను వ్యక్తిగత రక్షణ పరికరాలు నిత్యం ఉపయోగించాలని శానిటరీ ఇన్ స్పెక్టర్లను ఆదేశించారు. నిషేదిత ప్లాస్టిక్ ను ఉపయోగించరాదని, ప్రతీ చోట తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ వాడిన దుకాణాలకు పలు పలుమార్లు జరిమానాలు విధించాలని, మరలా ప్లాస్టిక్ వినియోగించిన యెడల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని దుకాణపు అధికారికి హెచ్చరిక, నోటీసు జారీ చేయాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ - 2021లో విశాఖ

నగరం ఉత్తమ స్థానం సాధించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పారిశుధ్య విభాగపు అందరు సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని కమిషనర్ అందరికీ హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు, చీఫ్ మెడికల్ ఆఫీసరు ఆఫ్ హెల్త్ డా. కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, అందరు జోనల్ కమిషనర్లు , ఏ.ఎం.ఓ.హెచ్.లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి కానుకతో జర్నలిస్టుల సంతోషం

రెండో రోజు కొనసాగిన సంక్రాంతి కానుకల పంపిణీ




జర్నలిస్టులకు సంక్రాంతి కానుకలను అందిస్తున్న గంట్ల శ్రీనుబాబు, జి.రమేష్ బాబు తదితరులు

విశాఖపట్నం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి జర్నలిస్టులకు అందించిన సంక్రాంతి కానుకలను మంగళవారం సైతం ఏయూ జిమ్నాజియం మైదానంలో పంపిణీ చేశారు. సంక్రాంతి కానుకలు స్వీకరించిన జర్నలిస్టులు సంతోషం వ్యక్తంచేశారు. విజెఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్లస్థలాల మంజూరుకు విజయసాయి రెడ్డి కృషిచేస్తున్నారన్నారు. ఇటీవల నిర్వహించిన జర్నలిస్టుల అవార్డుల కార్యక్రమానికి సైతం విజయసాయి రెడ్డి విచ్చేసి పాత్రికేయులపై తన అభిమానాన్ని చాటారన్నారు. కార్యక్రమంలో విజెఎఫ్ కార్యదర్శి చోడిశెట్టి దుర్గారావు, విజయసాయి రెడ్డి మీడియా సమన్వయ అధికారి జి.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. విజెఎఫ్ కార్యవర్గ సభ్యులు నాగరాజు పట్నాయకర్, దాడి రవికుమార్, ఈశ్వర రావు, తదితరులు సమన్వయం చేశారు.

# సచివాలయ సిబ్బందికి ఆర్పీలకు బట్టలు పంపిణీ



గాజువాక : జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి కల్యాణమండపంలో గల సచివాలయం లో 87వార్డ్ వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి ప్రగడ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బందికి, ఆర్పీలకు బట్టలు పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి గాజువాక నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర వైకాపా ఇంచార్జ్ విజయ సాయిరెడ్డి ప్రగతి భారతి పౌండేషన్ ట్రస్ట్ ద్వారా సచివాలయం వాలంటరీలకు, సచివాలయ సిబ్బందికి, ఆర్పీలకు బట్టలు అందజేయడం జరిగిందన్నారు. కరోన కాలంలో వారు అందించిన సేవలు మరువలేమని, వారి సేవలను అభినందిస్తూ ఈ చిరు కానుకను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు ప్రగాడ వేణుబాబు, మద్దపు దామోదర్, ప్రగాడ శ్రీనివాస్ ఇల్లపు రాము, దుగ్గపు దానప్పలు, గాలి ఆనంద్,వడ్లపూడి ఈశ్వర్ రావు, ఎస్.పాపారావు, పిడుగు రమణ, బోండా గోవిందరాజులు ,ఆడారి శ్రీను, మార్పు గోవిందా, ఎస్. ఈశ్వరావు, గిరాడ అప్పన్న పాలిశెట్టి శ్రీను, కాండ్రేగుల కృష్ణ, ప్రగాడ రాము, గుంట్ల శ్రీను, మింది రాజు, ఆదినారాయణ, గోనపు సన్యాసి నాయుడు, డి రమణారావు, ప్రగాడ గోవింద రాజులు, దాక సత్తిబాబు, దొడ్డి సత్య నారాయణ, దగా వరకృష్ణ, కారణం లక్ష్మి, గెద్దాడ అప్పన్న, పారిపెల్లి, వి. సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత ప్రతి ఒక్కరి భాద్యత



విశాఖపట్నం : 32 వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలో భాగంగా ప్రధాన జంక్షన్ అయిన మద్దిలపల్లెం వద్ద రవాణా శాఖా మరియు పోలీసు సిబ్బందితో కలిసి రహదారి భద్రతకు సంబంధించిన ప్లే కార్డులతో వాహన చోదకులకు ప్రతి ఒక్కరు రహదారి భద్రతను పాటించాలని అవగాహన కల్పిస్తూ మరియు హెల్మెట్ ధరించి ద్వి చక్ర వాహనములు నడిపిన వారికి, సీటు బెల్టు ధరించి నాలుగు చక్రముల వాహనం నడిపిన వాహన చోదకులకు, వారిని అభినందిస్తూ మరియు వారితో పాటు ఉన్న ఇతరులు కూడా స్ఫూర్తిదాయకంగా ఉండేదుకు పువ్వులు మరియు చాక్లెట్లను వారికి బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.టి.సి రాజరత్నం ఆర్.టి.ఓ ఆర్.సి.ఎచ్. శ్రీనివాస్, మోటారు వాహనముల తనిఖీదారులు యం. మురళీ కృష్ణ, హరి ప్రసాద్, వి.వెంకటరావు, వై.శ్రీనివాసరావు, జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఎప్పుడు ఎన్నికలు వచ్చినా

# తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలి

కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన అరకు వేలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జి లొడగల కృష్ణ





పాడేరు : అరకు వేలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సెక్రటరీ ఎన్నికలు సమావేశం ఈ రోజు అరకు వేలి నియోజకవర్గంలో డుంబ్రిగూడ హుకుంపేట మరియు ముంచింగిపుట్ మండలాల నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారిగా విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లోడగల కృష్ణ తెలుగుదేశం పార్టీ ఎన్నికల ను ఉద్దేశించి మాట్లాడుతూ....

పార్టీ రాబోయే ఎన్నికలకు గెలుపుకు అందరూ కార్యకర్తలు కృషి చేయాలని ఎవరికి మండల పార్టీ ప్రెసిడెంట్ అధ్యక్షులుగా అన్న ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని గిరిజన ప్రాంతంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధి చేసింది ఏమీ లేదని రాబోయే కాలంలో ప్రభుత్వం పై ప్రజా పోరాటాలు పెరుగుతాయని వైసీపీ ప్రభుత్వం మీద ప్రజల్లో పూర్తిగా వ్యతిరేకంగా ఉందని ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని ఆ దిశగా కార్యకర్తలు నాయకులు అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా కార్యకర్తలను నాయకులను లోడగల కృష్ణ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు అబ్రహం. దోను దొర. మాజీ జెడ్పీటీసీలు. మాజీ ఎంపీలు. మాజీ సర్పంచులు. తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు. మండల నాయకులు అందరూ పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

విశాఖపట్నం : కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్రోలు, డీజిల్‌పై పన్నులు పెంచుతూ ప్రజలపై భారాలు మోపడాన్ని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. కరోనా కారణంగా దేశ ప్రజలు ఉపాధిలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ఒకవైపు ప్రజలు ఆర్థిక భారాలు మోయలేక సతమతమవుతుంటే మరోవైపున కేంద్ర బిజెపి ప్రభుత్వం డీజిల్, పెట్రోలుపై టాక్సులు పెంచుతూ ప్రజలను జలగల్లా పీల్చుకుతింటుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ మనదేశంలో మాత్రం డీజిల్, పెట్రోలు ధరలు పెరుగుతున్నాయి. కేంద్రం పన్నులు పెంచడమే దీనికి కారణం. మన ప్రక్క దేశాల్లో లీటర్ పెట్రోల్ శ్రీలంక రూ.63, పాకిస్తాన్ రూ.46, నేపాల్లో రూ.67/-లు వుంటే మన దేశంలో ప్రస్తుతం లీటర్ పెట్రోల్ 90రూపాయలు దాటి వందకి చేరువలో వుంది. మోడీ దేశానికి మంచి రోజులు వచ్చాయనే చెబుతూనే ప్రజలపై మోయలేని భారాలను మోపుతున్నారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చేనాటికి పెట్రోల్ లీటర్‌కు రూ.9.48 పైసలు వుండే టాక్సు నేడు రూ.32.98 పైసలకి, డీజిల్‌పై రూ.3.56 పైసలు నుండి 31.81పైసలు టాక్సులు పెంచారు. ఒక కరోనా సమయంలోనే లీటర్ పెట్రోల్‌పై రూ.13లు, లీటర్ డీజిల్‌పై రూ.16లు పన్నులు పెంచింది.

దాని కారణంగా నిత్యావరసర వస్తువులు, రవాణా ఛార్జీలు పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పెట్రోలు, డీజిల్‌పై పన్నులను తగ్గించి ప్రజలను ఆదుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. అంతర్జాతీయ మార్కెట్‌తో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న పన్నులను తగ్గించేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.

# హెరిటేజ్ పాడిరైతులకు ప్రోత్సహకాలు

## మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం : హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేసే పాడి రైతులకు మేనేజర్ కూండ్రపు శేషు ప్రోత్సహకాలు అందజేశారు. మంగళవారం లాలంకోడూరు శివారు ఎర్రన్నపాలెం గ్రామ హెరిటేజ్ పాడిరైతులకు తీర్థం సందర్భంగా రూ.55 వేలు బోనస్ తో పాటు దుప్పట్లును ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ శేషు మాట్లాడుతూ అధిక పాల ధరను, తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తూ పాడిరైతుల అభివృద్ధికి డెయిరీ పాటుపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ తాతబాబు, కుమారి, నూకాలమ్మ తదితర రైతులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ పుస్తకాలకు వెబ్‌సైట్లును ఆశ్రయించాలి

యువతకు జిల్లా రిజిస్ట్రార్ కె.శ్రీనివాసరావు విజ్ఞప్తి



అనకాపల్లి : పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో పుస్తకాలు అందించే వెబ్‌సైట్లను వినియోగించుకోవాలని రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ జిల్లా రిజిస్ట్రార్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలోని గ్రంధాలు, పత్రికలు, పోటీ పరీక్షలు, ఆన్‌లైన్ విభాగాలను మంగళవారం ఆయన సందర్శించారు. అనంతరం పాఠకులతో మాట్లాడుతూ విద్యార్థులు తమకు కావాల్సిన పుస్తకాలను ఆన్‌లైన్‌లో వెతకడానికి అమెజాన్ యూజ్డ్ బుక్ స్టోర్స్, బకెట్ బోల్ట్, యువర్ బుక్ స్టాల్, యో బుక్స్, సెల్ బై బుక్, ఆల్ బుక్స్ ఆన్‌లైన్, బుక్ అడ్డా, మై కాలేజ్ అడ్డా, బుక్స్ నెటవర్క్, స్టూడెంట్ డెస్క్, శ్వాప్ ద బుక్, బుక్ మై బుక్, బుక్ సెల్ బై, కితాబి వంటి వెబ్ సైట్లను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా తమ వద్ద ఉన్న పుస్తకాలను దానం చేయడానికి బడ్జెట్ రీడ్స్, బుక్ చోర్ వెబ్ సైట్లను సంప్రదించవచ్చు న్నారు. పుస్తక పఠనం ద్వారా జీవిత లక్ష్యాన్ని అలవోకగా సాధించవచ్చన్నారు. తెలుగు, ఆంగ్ల దినపత్రిక లను తప్పని సరిగా చదవాలని, ఫలితంగా కొత్త విషయాలతో పాటు మన చుట్టూ జరిగే విషయాలు తెలుస్తాయన్నారు. పత్రికలు చదవడం వల్ల సమాజంలో జరుగు తున్న వివిధ పరిణా మాలపై అవగాహన ఏర్పడుతుం దని చెప్పారు. మహ నీయులు, స్వాతంత్ర్యోద్యమ కారుల జీవిత చరిత్రల పుస్తకాలను విద్యార్థుల కోసం గ్రంథాలయంలో అందుబాటులో అభినందనీయమన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలంటే పుస్తకాలు కావాలి, ఇలాంటి స్థితిలో గ్రంథా లయాలు అవసరాన్ని తీరుస్తుయని జిల్లా రిజిస్ట్రార్ కె.శ్రీనివాసరావు అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులు నిత్యం గ్రంథాలయాన్ని సందర్శించాలన్నారు. ఈ సందర్భంగా పాఠకులు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, భవ్యశ్రీ డెవలపర్స్ అధినేత కె.నాయుడు, గ్రంథాలయ సభ్యులు బొడ్డేడ జగ్గ అప్పారావు, కాండ్రే గుల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డిప గ్రామంలో దోషులను అరెస్టు చేయాలని ధర్నా

నర్సీపట్నంలో సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి అబీద్ సెంటర్ వరకు భారీ ర్యాలీ

సబ్ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించిన బాదితులు




నర్సీపట్నం : వడ్డిప గ్రామంలో దోషులను తక్షణమే అరెస్టు చేయాలంటూ గ్రామ యస్సీ కాలనీ వాసులు నర్సీపట్నంలో సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి అబీద్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్సీ కాలనీ వాసులకు రక్షణ కల్పించాలంటూ... దోషులను వెంటనే శిక్షించాలని..... తమను ప్రభుత్వం ఆదుకోవాలంటూ.... దళితుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వాటర్ ప్యాకెట్ లోని నీరు ప్రమాదవశాత్తు మీద పడింది అనే నెపంతో దళిత యువకుడు మొహం పై బలంగా గుద్ది, కుల దూషణ చేసి , మరుసటి రోజు ఎస్సీ కాలనీ కి వచ్చి భీభత్సం సృష్టించి,ఇళ్ళళ్ళలోకి దూరి కొట్టడం అమానుష చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి,ఏయస్పీ విచారణ జరిగినా కూడా ఇంకా దోషులను అరెస్ట్ చేయకపోవడం అన్యాయమన్నారు. వెంటనే అరెస్టు చేసి తమను ఆదుకోవాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి యమ్. అప్పలరాజు, జై భీమ్ మాలమహానాడు నాయకులు పొన్నపు శేఖర్,దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు నక్కపల్లి నూకరాజు తదితరులు గ్రామస్తులు బాధితులైన ముక్కడు పల్లి సుజాత,బాదితుడైన అప్పారావు, నాగేష్, వరహాలు, అయ్యబాబు, మాజీ ఎంపిటిసి నూకరాజు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్.జి నగరంలో 35 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ



దేవరాపల్లి : మండలంలోని ఎన్ జి నగరంలో 35 మందికి ఇళ్ల స్థలాల పట్టాల మంజూరయ్యాయి. వీటిని వీఆర్ఓ గంగు నాయుడు సమక్షంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ వైయస్సార్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు చిరికి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో లక్షలాది మంది పేదల సొంతింటి కల సాకారం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బొడ్డు పెద్ద దొర, సిరికి సన్యాసినాయుడు, షిప్ యార్డ్ వెంకట్రావు,వంటాకు నారాయణ మూర్తి, వైఎస్ఆర్సిపి గ్రామ శాఖ అధ్యక్షులు రంగలి సింహాచలం నాయుడు, గ్రామ వాలింటర్స్ పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### మహిళపై వివక్షకు విద్యయే విరుగుడు

రాజకీయ ఆర్థికరంగంలో కాకలు తీరిన పీవీ నరసింహారావుకు సామాజిక పరివర్తనపై కూడా స్పష్టమైన అవగాహన ఉన్నదనడానికి ఆయన అధికార యంత్రాంగంలో తీసుకున్న చర్యలను ఉదాహరణగా చెప్పవచ్చు. మహిళా సమానత్వం సాధించడానికి విద్యాబోధన కీలకమైనదిగా ఆయన భావించారు. 'మహిళల కోసం సంస్కరణలు, భవిష్యత్ అవకాశాలు' అనే అంశంపై న్యూఢిల్లీలో 1991 ఆగస్టు 21వ తేదీన జరిగిన సదస్సులో ఇచ్చిన ప్రారంభోపన్యాసంలో- విద్యారంగంలో వివక్షను రూపుమాపితే, మిగతా సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయని ఆయన వివరించారు. మహిళల ప్రయోజనాల పరిరక్షణకు తగిన శాసనం కూడా చేయాలని ఆయన అన్నారు. చట్టం కూడా తోడైతే, విద్యావంతులైన మహిళలు తమ హక్కుల కోసం తామే పోరాడుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల పట్ల వివక్ష పోవాలంటే సమాజంలో పరివర్తన రావాలని కూడా ఆయన బోధించారు.

నేను కొంతకాలం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నాను. అనేక అంశాలు క్రోడీకరించి మానవ వనరుల అభివృద్ధి శాఖను నిర్మించవలసి వచ్చింది. ఇది ఆయా శాఖల కార్యదర్శులను ఒకచోట చేర్చడం కాదు, మానవ వనరులకు సంబంధించిన అనేక అంశాలను ఒక సమ్యగ్దృష్టితో చూడటం. ఒక టీచర్ ఒక విద్యార్థిని పాఠశాలకు తీసుకుపోవాలని భావిస్తుంది. ఆ విద్యార్థి అనారోగ్యం తో ఉన్నాడు కనుక, తల్లి పంపనంటుంది. 'అనారోగ్యం వైద్యశాఖకు సంబంధించినది, నాది విద్యా శాఖ. అందువల్ల విద్యార్థిని తీసుకుపోతాన'ని టీచర్ అంటుంది. టీచర్‌కు ఆరోగ్యంతో సంబంధం లేదు. కానీ, తల్లి తమ బిడ్డ ఆరోగ్యాన్ని, చదువును అన్నింటినీ పట్టించుకుంటుంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ ఒక తల్లి మాదిరిగా అన్ని అంశాలను పట్టించుకోవాలనేది రాజీవ్ జీ ఆలోచన.

కుమారుడు కావొచ్చు, కుమార్తె కావొచ్చు, ఒక శిశువుకు సంబంధించిన అన్ని అంశాలను పట్టించుకోవాల్సిందే. కుమారుడైతే బడికి పంపడం, కుమార్తెను బడికి వద్దనడం సరికాదు. అందువల్లనే బాలికా విద్యకు సంబంధించి ప్రత్యేక కృషి జరుపాలని నూతన విద్యా విధానం సూచిస్తుంది. మొదట విద్యారంగంలో వివక్ష తొలగాలి. విద్యారంగంలో వివక్షను నిర్మూలించినట్లయితే ఇప్పుడు మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు రూపుమాసిపోతాయని నాకు అనిపిస్తున్నది. అన్ని సమస్యలు మటుమాయమైపోతాయని నేననడం లేదు. కొన్ని నిబిడీకృతమైన సమస్యలుంటాయి. కానీ, మానవులతో సాధ్యమైనన్ని సమస్యలు పరిష్కరించవచ్చు. కొందరు తల్లిదండ్రులు కొడుకును బడికి పంపుతారు తప్ప, కుమార్తెను పంపరు. ఈ భావజాలం ప్రజల మనసులో నాటుకుపోయి ఉన్నది. మహిళా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నవారు తల్లిదండ్రుల్లో పరివర్తన తీసుకురావడానికి ప్రయత్నించాలి.

మహిళలు విద్యావంతులైతే, వారి రక్షణకు చట్టం కూడా చేసినట్లయితే, ఇక వారి హక్కుల కోసం వారే పోరాడుతారు. వారి హక్కుల కోసం వారు కాకుండా, మరెవ్వరు పోరాడుతారు? వారు పోరాడకుండా ఉండటం మంచిది కాదు. ఈ పోరాటం ఎంతోకాలం సాగదు. కొంతకాలానికి మగవారు కూడా దిగి వస్తారు. విద్యావంతులైన మహిళలు తమ సమస్యలను పరిష్కరించుకుంటారు. ఇప్పటికీ సమాజంలో అనేక మూఢ నమ్మకాలు పేరుకుపోయి ఉన్నాయి. సతీసహగమనం వంటి దురాచారాలు పాత కాలానికి సంబంధించినవి ఇంకా ఉన్నాయి. మహిళలు అయిష్టంగానే వీటికి బలవుతున్నారు. ఈ దురాచారం అమలులో ఉన్న ప్రాంతం గురించి నేను వివరాలు సేకరించాను. ఈ హీనమైన దురాచారాన్ని వారు గౌరవనీయమైనదిగా భావిస్తున్నారు. ఈ దురవగాహన ఉన్నంతకాలం స్త్రీల పట్ల ఈ దురాచారం కొనసాగుతూనే ఉంటుంది. దేవదాసీ విధానం మరో దురాచారం. దేవుడు కను క మాట్లాడగలిగితే మనం చేస్తున్న పనులకు తీవ్ర నిరసన వ్యక్తం చేసేవాడు. మనలాగా మరే సమాజం ఇంతగా దేవుడిని వాడుకొని ఉండదు. దేవుడిని అత్యంత దోపిడి చేస్తున్న వాడు మానవుడే.

రాజకీయాల్లో ఏమీ జరుగుతున్నదనేది చూస్తూనే ఉన్నాం. మూఢనమ్మకాలు మనుషుల్లో గాఢంగా నాటుకుపోయి ఉన్నాయి. మనిషికి మతం అనేది అవసరమే కానీ, మతం పేర అనేక నమ్మకాలు ఎంతో నష్టం చేస్తున్నాయి.

# ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన జానీ



అనకాపల్లి : స్థానిక విజయరామరాజురావు పేట ఏఎంసికాలనీ లో 82 వార్డుల్లో సచివాలయం 3.4 పరిధిలో 441 మంది లబ్ధిదారులకు భూమి పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా పట్టణ వైసిపి అధ్యక్షులు మందపాటి జానకి రామ రాజు.82 వార్డు కార్పొరేటర్ అభ్యర్థి మందపాటి సునీత హాజరై 441 మంది నిరుపేదలకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిరుపేదలైన అందరికీ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ సహకారం తో పట్టణ జివిఎంసి పరిధిలో ఉన్న నిరుపేదల అందరికీ ఇల్ల స్థలాలు మంజూరు చేస్తామని ఇచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను అన్ని అమల పరిచిందని వారన్నారు. ఎవరికైనా ఇళ్ల పట్టాలు రానియెడల దరఖాస్తు చేసుకుంటే 90 రోజుల్లో స్థలాలు మంజూరు చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టిపిఆర్‌పి రమేష్ బాబు. వైసిపి నాయకులు జాజుల రమేష.పలకా చవితిని కాంతం. కొండపు సత్తిబాబు. కోన ఉమా. తలపాక శివ అ.82 వ వార్డు కార్యకర్తలు నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు పంపిణీ చేస్తున్న పలకా



అనకాపల్లి : స్థానిక కోట్నివీధిలో కళ్యాణ మండపంలో. 10.12సచివాలయం పరిధిలో మంగళవారం నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకారవి.84 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి పలకా యశోదకార 426 స్థల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిరుపేదలైన అందరికీ ఇల్లు కట్టించి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ దృఢ సంకల్పంతో పని చేస్తున్నారని వారన్నారు.పట్టణ జివిఎంసి పరిధిలో ఉన్న నిరుపేదల అందరికీ ఇల్ల స్థలాలు మంజూరు చేస్తామని ఇచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను అన్ని అమల పరిచిందని వారన్నారు. ఎవరికైనా ఇళ్ల పట్టాలు రానియెడల దరఖాస్తు చేసుకుంటే 90 రోజుల్లో స్థలాలు మంజూరు చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కోరుకొండ రాఘవ , టి పిఆర్ఓ పి.రమేష్ బాబు వైసిపి నాయకులు, యల్లపు చంద్రమోహన్. మాధురి నాయుడు. కాండ్రేగుల జోషి.అప్పకుండా రవిశంకర్ దిండు జగ్గ అప్పారావు. గద్దె నగేష్. బయ్యా వరపు రమణ. కోటిపల్లి జేజి బాబు. అడ్డూరి చందు. ఏడు వాకల నారాయణరావు.కోరుకొండ ముని స్వామి, 84వ వార్డు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత ప్రతి ఒక్కరు బాద్యతగా భావించాలి



విశాఖపట్నం : రహదారి భద్రత ప్రతి ఒక్కరి భాద్యతగా బావించాలని విశాక రవాణా శాఖ ఉప కమిషనర్ రాజరత్నం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈమేరకు మంగళవారం 32 వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలో భాగంగా ప్రధాన కూడళ్ల వద్ద మద్దిలపల్లెం , తదితర ప్రాంతల్లో రవాణా శాఖా మరియు పోలీసు సిబ్బందితో కలిసి రహదారి భద్రతకు సంబంధించిన ప్లే కార్డులతో వాహన చోదకులకు ప్రతి ఒక్కరు రహదారి భద్రతను పాటించాలని అవగాహన కల్పించారు . అదేవిదంగా హెల్మెట్ ధరించి ద్వి చక్ర వాహనములు నడిపిన వారికి, సీటు బెల్టు ధరించి నాలుగు చక్రముల వాహనం నడిపిన వాహన చోదకులకు, వారిని అభినందిస్తూ మరియు వారితో పాటు ఉన్న ఇతరులు కూడా స్ఫూర్తిదాయకంగా ఉండేదుకు పువ్వులు మరియు చాక్లెట్లను వారికి బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.టి.సి రాజరత్నం గారు ఆర్.టి.ఓ ఆర్.సి.ఎచ్. శ్రీనివాస్ గారు, మోటారు వాహనముల తనిఖీదారులు యం. మురళీ కృష్ణ , హరి ప్రసాద్ ,వి. వెంకట రావు,వై శ్రీనివాస రావు , జి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### సర్వశ్య శరణాగతి

మనసా, వాచా కర్మణా, ఆత్మ శరణాగతి భావంతో
త్రికరణ శుద్ధిగా పరమాత్మ శరణ్యమే
ఆనందమయ జీవితానికి సోపానం
పిపీలికాది పర్యంతం సకల
చరా చర సృష్టికి అభయ హస్త మందించి
కష్టాల కడలి నుండి తప్పించి
శోకతృప్త హృదయాలకు స్వాంతన నందించే
పరమాత్మ కరుణా రస విధానం అపూర్వం
పరమాత్మ నీడలో సాగుతూ
పరమాత్మ పై సమస్త భారము వుంచి
మర్కట కిశోర, భ్రమర కీటక
మార్జాల కిశోర న్యాయాలే భక్తి మార్గంలో
అనుసరించవలసిన విధానాలుగా నిర్వచనం
మనల్ని పరికరములుగా భావించి
సమస్త కర్మ ఫలములను పరమాత్మకు
అర్పించడమే సిసలైన సాధన

...కవిత రచన :
సి.ప్రతాప్

## పంచాంగం


మాసం : పుష్య; తిథి : సప్తమి మ.1.23; రేవతి మ.1.10; వర్జ్యము లేదు.

బుధవారం 20-01-2021

a **మేషం** : భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది. b **వృషభం** : స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కొనక తప్పదు. రావలసిన ధనం సకాలంలో అందుట వలన పొదుపు దిశగా మీ ఆలోచనలుంటాయి. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు. c **మిథునం** :విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి గుర్తింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు, మీ పాత సమస్యలు పరిష్కార దిశగా సాగుతాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి అందుకు తగిన ప్రోత్సాహం లభిస్తాయి. బంధుమిత్రుల రాకపోకలు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుస్తుంది. d **కర్కాటకం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల ఓర్పు, నేర్పు వ్యవహరించ వలసివస్తుంది. స్త్రీలకు వాహనం నడుపుతున్నప్పుడు ఏకాగ్రత అవసరం. సోదరీ సోదరుల మధ్య అవగాహన కుదురుతుంది. బంధువుల కోసం ధనం విరివిగా వ్యయం చేయవలసివస్తుంది. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. e **సింహం** : మొక్కుబడులు తీర్చుకోవాలనే మీ సంకల్పం నెరవేరుతుంది. రిప్రజెం టేటివ్‌లు, కొబ్బరి పండ్లు, పూలు కూరగాయలు, చిరు వ్యాపారులకు లాభ దాయకంగా ఉంటుంది. బంధువుల నుంచి ఒత్తిడి, మొహమాటాలు ఎదుర్కొం టారు. ఎదుటివారిని అతిగా విశ్వసించటం మంచిది కాదని గమనించండి.. f **కన్య** : కొత్తగా చేపట్టిన వ్యాపారాలలో పోటీతత్వం ఆందోళన కలిగిస్తుంది. నిరుద్యోగులకు ఇంటర్వ్యూల్లో ఏకాగ్రత ముఖ్యం. హోటల్, కేటరింగ్ రంగాలవారికి లాభదాయకంగా ఉంటుంది. ముఖ్యమైన వ్యవహారాల్లో ఎదుటివారిని సలహా అడగడం మంచిదని గమనించండి. మీ జీవిత భాగస్వామి సలహా పాటించి లబ్ధి పొందుతారు. g **తుల** : విందులు, దైవ పుణ్యకార్యాల్లో పాల్గొంటారు. ఉపాధ్యాయులకు సదవకాశాలు లభిస్తాయి. మీ కళత్ర ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. మీ సామర్థ్యానికి ఆశించినంత ప్రతిఫలం లభిస్తుంది. ఉద్యోగస్తులు విలువైన కానుకలు అందించి అధికారులను ప్రసన్నం చేసుకుంటారు. స్త్రీలు దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. h **వృశ్చికం** : ప్రైవేట్ సంస్థలలోని వారికి విదేశాలు వెళ్ళే అవకాశం లభిస్తుంది. స్తీలు విలువైన వస్తువులు చేజార్చుకునే ఆస్కారం ఉంది. ప్రముఖుల సహకారంతో మీ సమస్య పరిష్కారమవుతాయి. ఇళ్ల స్థలాలు, పొలాల అమ్మకంలో పునరాలోచన మంచిది. ఏజెంట్లకు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మినహా ఆర్థిక సంతృప్తిఉండదు. i **ధనుస్సు** : విద్యార్థులు ఉపాధ్యాయులతో ఏకీభవించలేకపోతారు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. బంధు మిత్రులతో సఖ్యత నెలకొంటుంది. సోదరీ, సోదరు లతో ఏకీభవించలేకపోతారు. పెద్దలను ప్రముఖులను కలుసుకుని వారికి బహు మతులు అందజేస్తారు. బ్యాంకు పనుల్లో ఏకాగ్రత వహించండి. j **మకరం** : చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. రాజకీయనాయకులు సభలు, సమావేశాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. మీ సంతానం విద్య, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. వృత్తి, వ్యాపార రంగాల వారికి సదవకాశాలు లభిస్తాయి. k **కుంభం** :నూతన ప్రదేశ సందర్శనలు ఉల్లాసాన్నిస్తాయి. సాహసకృత్యాలకు, వాదోపవాదాలకు ఇది సమయం కాదని గమనించండి. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. వాతావరణంలో మార్పు రైతులకు ఆందోళన కలిగిస్తుంది. వ్యవసాయ, తోటల రంగాల వారికి వాతావరణం అనుకూలిస్తుంది. L **మీనం** : వ్యాపారాభివృద్ధికి అహర్నిలు శ్రమిస్తారు. ఖర్చులు, చెల్లింపులలో ఏకాగ్రత వహించండి. అర్థాంతరంగా నిలిపి వేసిన పునఃప్రారంభమవుతాయి.

# సంపదలను ప్రసాదించే శివుడు

## సంకీర్తన



జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడిలేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయటపడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమశివుడిని పూజించడం వలన ఫలితం ఉంటుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. సోమవారం పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

### ఆపదలు తొలగించే అమ్మవారు

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని .. సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలాకుతలం చేస్తుంటాయి. అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.



# ఎంవీఆర్ మికీది తగునా..

## - లేబర్ కమిషనర్ ఆదేశాల అనుసారం బకాయిపడ్డ జీతాలు చెల్లించాలి..

## - ఎంవీఆర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టిన ఏఐటీయూసీ..



విశాఖపట్నం : సుమారు 40 సంవత్సరాలుగా ఎమ్.వెంకట్రావు ఇన్ ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ లో పనిచేయుచున్న 05 గురు సీనియర్ సూపర్ వైజర్లు, 09మంది డ్రైవర్లుకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించిన వారం దరికీ బాకీ ఉన్న రెండు నెలలు జీతాలు, వారికి చెల్లించవలసిన రాయితీలను తక్షణమే చెల్లించి తన విజ్ఞతను చాటుకోవాలని ఏఐటీయూసీ నాయకుడు కసిరెడ్డి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కార్మికులను అర్ధాంతరంగా తొలగించడాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో కార్మికులు మంగళవారం ఎంవీఆర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కశిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ తొలగించిన కార్మికులకు జీతాలు మరియు రావలిసిన రాయితీలు చెల్లించవలసినిదిగా రీజినల్ లేబరు కమిషనర్‌కి ఫిర్యాదు చేసామని ఆర్.ఎల్.సి.గారు తక్షణమే కార్మికులకు ఇవ్వవలిసిన అన్ని రకముల సెటిల్మెంట్లు చేయాలని ఆదేశించినా ఎమ్. వెంకట్రావు నేటికి చెల్లించకపోవడం అన్యాయం అని పేర్కొన్నారు. కార్మికులకు జీతాలు లేక కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని యాజమాన్యం వీరిని పట్టించుకోకపోవడం సరియైన చర్య కాదని, వెంటనే ఈ కార్మికులకు రావలసిన జీతభత్యాలతో పాటు వీరికి రావలసిన అన్ని రకముల రాయితీలను వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రములో సీనియర్ సూపర్ వైజర్లు రంగారావు, సతీష్, అచ్చంనాయుడు, రమేష్ మరియు డ్రైవర్లు ఎస్.రాజు, వర్మ, రామక్రిష్ణ, టి.నాయుడు, రమణ, అప్పలరాజు, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంపింగ్ పైప్ లైన్ ను పరిశీలించిన

# అధికారులు, వైసీపీ నాయకులు



భీమునిపట్నం : జీవీఎంసీ భీమిలి జోన్ 1,2,3 వార్డులకు,మంచినీటి కొరత లేకుండా 9.80. కోట్ల రూపాయలు తో పంపింగ్ పైప్ లైన్ కు శంకుస్థాపన పనులు త్వరలో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ చేతులు మీదుగా ప్రారంభించనున్నారు. దీని వల్ల ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా ఫిల్టర్ వాటర్‌నీ అందించనున్నారు. ఆ రోజు రాజన్న రాజ్యంలో భగీరద కార్యక్రమం చేశారు.జగనన్న రాజ్యంలో ఇప్పుడు మంచినీటి సమస్య తీరనున్నాయి అని నాయకులు తెలిపారు. పంపింగ్ లైన్ మంగళవారం అధికారులు నా యుకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ వాటర్ సప్లై ఈఈ, ఎఇ సుమన్, ఒకటవ వార్డ్ కార్ప రేటర్ అభ్యర్దినీ అక్కరమాని పద్మావతి రామునాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు పందిరి విజయ్, నాగేశ్వరరావు, చిల్ల.భాస్కరరెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేము సైతం,

# హెల్పింగ్ హ్యాండ్స్ ఆత్మీయ సమావేశం




ఆత్మీయ సమావేశంకు హాజరైన విజయ్, రాజేష్‌లు

నాతవరం : నాతవరం మండలం ఎపిపురం పంచాయతీలో మేము సైతం, హెల్పింగ్ హాండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్ హాజర య్యారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్య మన్నారు. తద్వారా మన నియో జకవర్గాన్ని, మన పంచాయతీని మరింత అభివృద్ధి పదంలో నడిపించవచ్చని యువతకు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా నేడు గ్రామంలో పర్యటించి గ్రామస్తుల కష్టసుఖాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో తన తండ్రి మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఎప్పుడూ రాజకీయాలు చేయలేదని ప్రజల అభివఅద్ధి సంక్షేమమే ధ్యేయంగా పని చేశారని అన్నారు. అనంతరం యువతకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పలువురు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ



దేవరాపల్లి : మండలంలోని దేవరా పల్లి, కలిగొట్ల గ్రామంలోని సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం వి ఎస్ చలం, తహసీల్దార్ జె. రమేష్ బాబు వ్యవసాయ శాఖ విస్తరణాధికారి ఎస్. కిరణ్ కుమార్, చైర్ పర్సన్ దాసరి గోపి, సీఈవో లు కనకరావు, వెంకట్రావు తదితరులు మంగళవారం తనిఖీ చేశారు. సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు జరిగిన విధానం, రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్న తీరుపై ఆరా తీశారు. రైతులకు భూములు సక్రమంగా అందుతున్నాయ లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.

ధాన్యం నమూనాలను సేకరించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనం తరం కొత్తపెంటలో నూతనంగా నిర్మాణం చేస్తున్న రైతు భరోసా కేంద్రాన్ని ఈ సందర్భంగా వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్యపై అంగన్వాడీలకు శిక్షణ



కంచరపాలెం : మహిళా అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అదేశాలమేరకు ఐ.సి.డి.ఎస్ అర్బన్ -1 పరిధిలో అంగన్వాడీలకు పూర్వ ప్రాథమిక విద్య (ఈ.సి.సి.ఈ) పై ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 సెక్టార్ -2 సూపర్ వైజర్ మానస నేతృత్వంలో మంగళవారం కంచరపాలెం జే.పి.నగర్ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు, సచివాలయం ఎం.ఎస్.కేలకు శిక్షణ తర గతులు నిర్వహించారు. ఈ మేరకు స్టడీ మెటీరియల్ ప్రదర్శించిన ఆమె చిన్నారులకు ఏవిధంగా పాఠాలు బోధించాలన్న విశయంపై అవగహన కల్పించారు. (ఈ.సి.సి.ఈ) ప్రాముఖ్యత మంచి అల వాట్లు, మాట, ఆట, పాట, సృజనాత్మకత, కథ, సంసిద్ధతతో మెలు గుట వాటి ద్వార చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్య ను అందించడం, అంగన్వాడీలకు ఆంగ్లంలో విద్యను ఏవిధంగా బోధించాలన్న విషయాలపై శిక్షణను ఇచ్చారు. కార్యక్రమాన్ని ఐ.సి.డి.ఎస్ అర్బన్ -1 సి.డి.పి.ఓ రమణ కుమారి పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ తో పాటుగా సచివాలయం ఎం.ఎస్.కే లు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా విచారణ జరపొద్దు

## - విచారణ అధికారులపై గ్రామస్తులు మండిపాటు



దేవరాపల్లి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనీస సదుపాయాలు కల్పించడంలో, కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్లు తగ్గిపోవడంతో కళాశాల సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని దేవరాపల్లి గ్రామ పెద్దలు విచారణ అధికారులపై మండిపడ్డారు. గతంలో కళాశాల పనితీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని ఆ మేరకు సంబంధిత అధికారులు విచారణ జరిపి ఏం చేశారో చెప్పాలంటూ మంగళవారం కళాశాలకు విచారణ కోసం వచ్చిన అధికారులపై గ్రామ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా సిబ్బంది వ్యవహరించిన తీరును విచారణ అధికారుల ముందు ఎండగట్టారు. తదుపరి విచారణ సమాచారాన్ని ఫిర్యాదుదారులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో....

గ్రామ నాయకులు వరద రెడ్డి సింహాచలం నాయుడు, కె.వి.రమణ, వై.కరుణాకర్ రావు, గొర్రెల సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రామ మందిర నిర్మాణంలో

# ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



అచ్యుతాపురం : రామ మందిర నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సమరత సేవా ఫౌండేషన్ మండల ధర్మ ప్రచారకులు కొల్లి అప్పా రావు, కొణతాల జనార్ధనరావు పిలుపు నిచ్చారు. మంగళ వారం రామన్నపాలెం గ్రామంలో అయోధ్య శ్రీ రామ జన్మ భూమిలో నిర్మాణ నిధి సమర్పణలో ధర్మిరెడ్డి బాబురావు 20 వేలు, ధర్మిరెడ్డి చిరంజీవి 10 వేలు విరాళాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో...

వైసిపి నాయకులు ధర్మిరెడ్డి నాయుడుబాబు, లాలం శ్రీనుతో పాటు ధర్మిరెడ్డి రాము, ధర్మిరెడ్డి శ్రీరాములు, ధర్మిరెడ్డి అప్పలనాయుడు, వైద్యులు ధర్మిరెడ్డి వెంకట్ తదితరులు ఉన్నారు.

# అయోధ్య రామ మందిరం నిధి ఏర్పాటుపై ప్రచారం



దేవరాపల్లి : అయోధ్య రామ మందిరం నిధి సేకరణపై గ్రామాల్లో విస్తృత ప్రచారం జరుగుతుంది. మండల ఆధ్యాత్మిక సేవా కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని శ్రీరాంపురం, శంభువాని పాలెం గ్రామంలో మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆవు గడ్డ అప్పలనాయుడు మాస్టర్ మాట్లాడుతూ కులమతాలకతీతంగా అయోధ్య రామమందిరం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార ప్రచార ఐక్యవేదిక మండల అధ్యక్షులు కె వి రమణ. సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు జి. రాము, దేవుళ్ళు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# నోర్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ గ్రూప్ డిజిటల్ డైరెక్టర్ గా సైమన్ నెల్సన్

భీమునిపట్నం : ఫ్యూచర్ లెర్న్ సిఇఓ గా పనిచేసిన సైమన్ నెల్సన్ నోర్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ గ్రూప్ డిజిటల్ డైరెక్టర్ గా ఎన్నికయ్యారనీ పాఠశాల డైరెక్టర్ అమిత్ జైన్ చెప్పారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇండియా లో ఉన్న 4ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ తో పాటు విశాఖ లో ఉన్న ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నోర్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ టెక్ డివిజన్ ఏర్పాటు చేయడం లో సైమన్ కీలకపాత్ర వహించగలరనీ అన్నారు.యూరప్ లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎడ్యుటెక్ స్టార్ట్ అప్ అయిన ఫ్యూచర్ లెర్న్ కు ప్రపంచంలో ఉన్న ఆన్లైన్ ఎడ్యుకేషన్ లెర్నింగ్ ప్లాట్ ఫాం కు సిఇఓ గా సైమన్ పని చేయడం జరిగిందనీ చెప్పారు.అంతేకాకుండా బిబిసి 1ప్లేయర్ ను ప్రారంభించడంలో సైమన్ కీలకపాత్ర పోషించారనీ తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా 29దేశాలలో ఉన్న 69నోర్డ్ ఆంగ్లియా స్కూల్స్ లో 10వేల మందో ఉపాధ్యాయులు ను 67,000మంది విద్యార్థులు కు సేవలు అందించడం జరుగుతుందనీ చెప్పారు. ఈ సందర్భంగా సైమన్ నోర్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ గ్రూప్ డిజిటల్ డైరెక్టర్ గా ఎన్నికయినందుకు ఆనందంగా ఉందని అన్నారనీ చెప్పారు. గ్లోబల్ లో చేరడం సంతోషంగా ఉందని అన్నారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

మాకవరపాలెం : నష్టపరిహారం ఇవ్వకుండా ఆర్అండ్బి అధికారులు రోడ్డు నిర్మాణం చేపట్టారంటూ కోర్టును ఆశ్రయించిన రైతులకు అనుకూలంగా న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. 2018లో మండలంలోని ఎండపల్లి నుంచి కొండలఅగ్రహారం వరకు రూ.10కోట్లతో ఆర్అండ్బి అధికారులు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే ఇవ్వకుండా తమ భూమిలో నుంచి రోడ్డు వేస్తున్నారంటూ రైతులు పూసపాటి సూర్యనారాయణరాజు, ఎస్.వెంకటరమణ, ఎస్.నారాయణమూర్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో ఆర్అండ్బి, రెవెన్యూ అధికారులకు కోర్టు నుంచి నోటీసులు వచ్చాయి. సుమారు 300 మీటర్లు వదిలివేసి మిగిలిన రోడ్డు పనులను అధికారులు పూర్తి చేశారు. కాగా రైతులకు చెందిన సుమారు 60 సెంట్లను రోడ్డులో కలిపివేశారని, ఈ మేరకు నష్టపరిహారం చెల్లించాలని న్యాయస్థానం తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

ఈ విషయమై తహశీల్దార్ రాణీఅమ్మాజిని వివరణ కోరగా న్యాయస్థానం నుచి నోటీసులు వచ్చిన మాట వాస్తవమేనని, రికార్డులను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని చెప్పారు.

# అక్రమ కలపను పరిశీలించిన డిఎఫ్ఒ


కలపను పరిశీలిస్తున్న డిఎఫ్ఒ

గొలుగొండ : బాలారం కృష్ణారం ప్రాంతంలో అక్రమంగా తరలిస్తు పట్టుబడ్డ కలపను మంగళవారం నర్సీపట్నం డిఎఫ్ఒ వినోద్కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఒ మాట్లాడుతూ సుమారు 5లక్షలు విలువ చేసే కలపను ఎక్కడ నుంచి తెచ్చారనే విషయంపై సమగ్ర విచారణ చేపడుతున్నామన్నారు. అటవీ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తులను గుర్తించి వారందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. గొలుగొండ డిపో కార్యాలయంలో మంగళవారం నిర్వహించవలసిన కలప వేలం పాట రద్దు చేయడం జరిగిందన్నారు. ముందు రోజు రెండు లక్షల రూపాయలు విలువచేసే టేకు కలపను, గత రాత్రి మళ్ళీ 20 టేకు దిమ్మలను స్వాధీనం చేసుకున్నమన్నారు.

దీనిపై కూడా సమగ్ర విచారణ చేపడుతున్నామన్నారు. ఆయనతో పాటు కేడిపేట రేంజర్ షఫీ, గొలుగొండ సెక్షన్ అధికారి లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

# 21న రెడ్డివారి గుండాలమ్మ తీర్థం

## గుడివద్ద భారీ అన్న సమారాధన



పరవాడ : పరవాడ గ్రామంలో రెడ్డి వారి గుండాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని ఈ నెల 21వ తేది గురువారం నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటి ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.

అదే రోజు మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తామని, సాయంత్రము అమ్మ వారి తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

కావున భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి తీర్థ మహో త్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటి వారు కోరారు.

## శ్రీ విజయ దుర్గా పీఠాధిపతులు గాడ్ కు 85వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఛైర్మన్ ఐ.వి.రోహిత్



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఛైర్మన్ ఐ.వి.రోహిత్ మర్యాద పూర్వకంగా అన్నవరం దేవస్థానం తరపున వేదపండితులతో కలసి శ్రీ విజయ దుర్గ పీఠాధిపతులు గాడ్ 85వ జన్మదినోత్సవం సంద ర్భంగా 'గాడ్' కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శ్రీ స్వామివారి తీర్ధ, ప్రసాదములను అందజేశారు.

# భీమిలి సిహెచ్సి లో కరోనా వ్యాక్సిన్ 53 మందికి



భీమునిపట్నం : స్థానిక సి హెచ్ సెంటర్ లో మంగళవారం సూపరిండెంట్ దిద్దే సిద్దార్థ కుమార్ ఆధ్వర్యంలో కరోనా వ్యాక్సిన్ హాస్పటల్ సిబ్బంది కి ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్ల సుమారు 53 మందికి వేశారు. ఈ కార్యక్రమంలో క్జేజీహెచ్ డాక్టర్ రామారావు మరియు్ను వైద్య సిబ్బంది భీమిలి సిబ్బంది డాక్టర్ కనక దుర్గ, డాక్టర్ వసుందర. తదితరులు పాల్గొన్నారు.

ఈ-కామర్స్ ఎగుమతుల వృద్ధి కోసం

## స్టార్టప్ ఇండియాతో భాగస్వామ్యం తీసుకున్న అమేజాన్

విశాఖపట్నం : కొత్త ఇండియన్ బ్రాండ్లు, స్టార్టప్లు దేశవిదేశాల్లో ఉన్న వినియోగదారులని చేరుకోవడానికి వీలుపడేలా అమేజాన్ వారు ఏజిఎస్పి అనే ఒక ప్రోగ్రాంని లాంచ్ చేశారు. అమేజాన్వారు స్టార్టప్ ఇండియాతో కలిసి ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్న స్టార్టప్లను అంతర్జాతీయ మార్కెట్లో లాంచ్ చేసి, ఇండియా నుంచి అంతర్జాతీయ బ్రాండ్లని పెంచాలని ఈ ప్రోగ్రాం ద్వారా ఒక యాక్సిలరేటర్ ని లాంచ్ చేశారు. కొత్త బ్రాండ్లు అంతర్జాతీయ మార్కెట్లో విక్రయాలు సాగించడానికి వీలుపడేలా లాంచ్ చేయబడిన స్టార్టప్ యాక్సిలరేటర్. పాల్గొన్న స్టార్టప్లు 50,000 డాలర్లు గెలుచుకునే అవకాశం, వీసీ కంపెనీలతో భాగస్వామ్యం పొందే అవకాశం. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ని అంగీకరించడం అనేది భారతదేశం సృజనాత్మకతకి ఉదాహరణగా ఉండి, అంతర్జాతీయంగా కొన్ని అత్యుత్తమ స్టార్టప్లకు దారితీయడానికి ముఖ్యకారణం. ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి పొందడానికి ఎన్నో కొత్త బ్రాండ్లకి సామర్థ్యం ఉంది.

# వినూత్న రీతిలో వాహనదారులకు స్వాగతం

**- చిన్న చిన్న తప్పిదాలవలన వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నారు**

**- ఆర్టీఓ అధికారి శివ ప్రసాద్**





గాజువాక : రహదారి భద్రతా వారోత్సవాలో భాగంగా ఆర్టీఓ అధికారులు వాహనదారులకు గులాభి పువ్వులతో పాటు,చక్లేట్ లను అందించి వినూత్న రీతిలో స్వాగతం పలికారు. ఆగనంపూడి టోల్ ప్లాజా వద్ద మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాజువాక ఆర్టీఓ అధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలు ద్వారా ఏటా లక్షల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఈ నేపాధ్యంలో ప్రభుత్వం, రవాణాశాఖ అధికారులు ఉమ్మడిగా కలిసి ప్రతిష్టాత్మంగా వాహనదారులకు రోడ్డు ప్రమాదాల పై అవగాహన కల్పించే విధంగా ఈ భద్రత వారోత్సవాలకు ప్రభుత్వం నాంధి పలికిందన్నారు. ప్రతి ఏటా జనవరి 18వ తేది నుండి రోడ్డు ప్రమాదాల పై భద్రత వారోత్సవాలు జరుపుతున్నామని అన్నారు. చిన్న చిన్న తప్పిదాలతో వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నా రన్నారు. హెల్మెట్ దారణ, సీట్ బెల్ట్ , తక్కువ వేగంలో వాహనం నడిపితే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చునని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ను క్రమం తప్పకుండా పాటించే వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు దూరంగా ఉంటారని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపటం వలన చాలా కుటుంబాలు అనాధుగా మిగులుతున్నారని ఆర్టీవో శివ ప్రసాద్ అన్నారు.


వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని,లేని ఎడల జరిమానాలతో పాటు శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకటవ వార్డులో ఇళ్ల పట్టాల పంపిణీ



భీమునిపట్నం : జీవీఎంసీ భీమిలి జోన్ ఒకట వ.వ వార్డు కొత్తపేట,,విల్సన్ పేటలో 600 ఇళ్ల పట్టాలను కార్పొరేటర్ అభ్యర్థి ని అక్కరమాని పద్మావతి రామునాయుడు పట్టణ నాయకులు చేతులు మీదుగా పంపిణీ చేశారు.పట్టాలు తీసుకున్న సిపి ఐ సిపి ఎం, నాయకులు అల్లు బాబూరావు ,ఎస్.అప్పల నాయుడు మాట్లాడుతూ కార్మిక వాడలో ఇన్ని ఇళ్ల పట్టాలు ఇచ్చి పేద ప్రజలు ని ఆదుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి,మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ కి, అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చింతగుంట శివ చిమిలి ప్రసన్న వర్కింగ్ ప్రెసి డెంట్ జగ్గుపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, పందిరి విజయ్, మాజీ కౌన్సిలర్లు ఉప్పా డ నాగేశ్వరరావు, కొప్పల రమేష్, జి.వి.రమణ, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# చింతవానిపాలెం జలపాతంకు పర్యాటకుల సందడి





కొయ్యూరు : కొయ్యూరు మండలంలోని చింతవానిపాలెం జలపాతంకు పర్యాటకుల సందడి నెలకొంది. రోజుకు సుమారు 1000 మంది పర్యాటకుల వరకు ఇక్కడకు వచ్చి మంచి అనుభూతిని పొందుతున్నారు. జిల్లా నుంచే కాక తూర్పుగోదావరి జిల్లా, తెలంగాణా వంటి ఇతర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడకు వస్తున్నారు. కొయ్యూరు మండల కేంద్రానికి ఐదు కిలో మీటర్ల దూరంలో ఉన్న ఈ జలపాతంకు చేరుకోవాలంటే పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. సుమారు కిలో మీటరు మేర రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో కాలినడకనే పర్యాటకులు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. పర్యాటకంగా ఎంతో ఆకట్టుకుంటున్న ఈ జలపాతానికి వెళ్లేందుకు రోడ్లను అభివృద్ధి చేసి పర్యాటకంగా తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు.

# చోడపల్లిలో ముగ్గులు పోటీలు



అచ్యుతాపురం : మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న చోడపల్లి గ్రామంలో రామ తీర్థం పురష్కరించుకొని మంగళవారం ముగ్గులు పోటీలు , వాలీబాల్ పోటీలు నిర్వహించారు.

ఈ పోటిలలో మహిళలు ఉత్సహంగా పాల్గొని రంగవల్లులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడిశల శ్రీనివాసరావు, గండి బోయిన వెంకట్, పితాని చిరంజీవి, గెంజి వెంకట సత్యనారాయణ, కాకి నూకరాజు, వడిశల సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాడచీపురుపల్లి పిహెచ్సిలో కోవిడ్-19 వ్యాక్సిన్



పరవాడ : నేడు పరవాడ మండలము వాడచీపురుపల్లి పరిదిలోగల అందరికి కోవి-19వ్యాక్సినేషన్ కు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి అని వాడచీపురుపల్లి వైద్యాదికారి కనకఅప్పారావు తెలిపారు.

దీంట్లో బాగంగా మంగళవారము డిప్యూటికలెక్టర్ సూర్యకళ మరియు స్దానిక తహశీల్దార్ బివిరాణి హస్పటల్ ను పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

టీకా వేసేందుకు వ్యాక్సిన్ ను అందుబాటులో ఉంచామనీ, హస్పటల్ సిబ్బందికి టీకా ఏవిధంగా వేయాలో శిక్షణ ఇచ్చామనీ వైద్యాధికారి కనక అప్పారావూ తెలిపారు.

# వృద్ధులకు స్టీల్ కంచాలు పంపిణీ

కాకినాడ రూరల్ : రమణయ్యపేట బోట్ క్లబ్ వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ సౌజన్యంతో వృద్ధులకు స్టీల్ కంచాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత తహశీల్దారు రేలింగి బాపిరాజు మాట్లాడుతూ ఉన్నంతలో దానధర్మాలు, పరోపకారం చేయడం ఉత్తమం అలవరచుకోవాలన్నారు. పేద కుటుంబాలకు చెందిన వృద్ధులకు నిరంతరం సేవలందిస్తున్న అడబాల సేవాతత్పరత అభినందనీయమని బాపిరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవరావు, శ్రీ రాములు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారానే యువతలో స్నేహభావాలు, మానసికోల్లాసం

**- పద్మావతి మహిళా కళాశాలలో వైఎస్సార్-పీకేఎం క్రికెట్ టోర్నీ ప్రారంభించిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని**


బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి కొడాలి నాని

మచిలీపట్నం,: క్రీడల ద్వారానే యువతలో స్నేహభావాలు, మానసికోల్లాసం పెంపొందు తాయని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వర రావు (నాని) చెప్పారు. మంగళవారం మచిలీపట్నం లోని పద్మావతి మహిళా కళాశాల ఆవరణలోని క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న వైఎస్సార్-పీకేఎం క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ ఎంతో ప్రతిభ ఉండి మట్టిలో మాణిక్యాల మాదిరిగా వెలుగొందే వర్ధమాన క్రీడా కారులను వెలికి తీసేందుకు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటమిలను సమానంగా తీసుకుని క్రీడాకారులు ముందుకు సాగాలన్నారు. ఈ టోర్నీలో క్రికెటర్లు రాణించి జిల్లాకు మంచిపేరు తీసుకురావా లన్నారు. క్రీడాకారులకు ఎల్లవేళలా సీఎం జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుం దన్నారు. అనంతరం మంత్రి కొడాలి నాని స్వయంగా టాస్ వేసి ఇరుజట్లను ఉత్సాహపర్చారు. క్రీడా పోటీలను ప్రారంభించారు. తొలిరోజున టోర్నమెంట్‌లో పోటీపడుతున్న నోబుల్ కళాశాల, పోలీస్ టీం జట్ల క్రీడాకారులను మంత్రి కొడాలి నాని పరిచయం చేసుకున్నారు. మచిలీపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్ దాదా స్పిన్ బౌలింగ్ చేయగా మంత్రి కొడాలి నాని బ్యాటింగ్ చేసి మ్యాచ్‌ను లాంచనంగా ప్రారంభించారు. ఈ టోర్నీలో మొత్తం 32 టీంలు పాల్గొంటున్నాయి. మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ, పెడన తదితర నియోజకవర్గాలకు చెందిన క్రికెట్ క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. 12రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. చివరి రోజున విజేతలకు బహుమతులను ప్రదానం చేయనున్నట్టు టోర్నీ నిర్వాహకుడు పేర్ని కిట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్డీవో ఏఎస్‌కే ఖాజావలీ, మచిలీపట్నం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ కె శివరామకృష్ణ, మచిలీపట్నం తహసీల్దార్ సునీల్‌బాబు, మార్కెట్‌యార్డ్ చైర్మన్ షేక్ ముస్తఫా(అచ్చాబా), వైస్‌చైర్మన్ తోట సత్యనారాయణ, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, పార్టీ అధికార ప్రతినిధి మాదివాడ రాము, వార్డు ఇన్‌ఛార్జిలు గాజుల భగవాన్, బందెల థామస్ నోబుల్, గూడవల్లి నాగరాజు, నరసింహగుప్తా దంపతులు, మహ్మద్ రఫి, మహ్మద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌కు ప్రజలంతా భాగస్వాములు కావాలి

## కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




కాకినాడ : స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రజలందరూ భాగస్వాములై కాకినాడ నగరాన్ని మెరుగైన ర్యాంకింగ్ సాధించేందుకు సహకరించాలని నగర ప్రజలను కార్పొరేషన్ కమిషనర్ స్వప్ని దినకర్ పుండ్కర్ కోరారు.41వ డివిజన్‌లో పారిశుధ్య నిర్వహణను బాహ్య పర్యటనలో భాగంగా పరిశీలించారు. డివిజన్లో ప్రజలు తడి,పొడి చెత్తను వేరు వేరుగా ఇవ్వడం జరిగిందని పారిశుధ్య నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్లో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉందని ఇంకా ప్రజల్లో తడి చెత్త ,పొడి చెత్త కాకుండా హానికర వ్యర్థాలపై కూడా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు చెత్తను వేరుచేయని వారి నుండి వ్యర్థాలను సేకరించ వద్దని పారిశుద్ధ్య కార్మికులను ఆదేశించారు. ప్రజలంతా వ్యర్థాలను తడి చెత్త పొడి చెత్త గా వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ విధంగా చేయడం వలన వ్యర్థాలను ప్రాసెసస్ చేసే సమయం,ఇందనం కూడా ఆదా అవుతుందని తెలిపారు.ఆయన వార్డులో పర్యటిస్తూ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, డస్ట్ బిన్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ ఫర్హానా ప్లానింగ్ సెక్రటరీ నిహారిక ,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్‌కు కేంద్రం గట్టి హెచ్చరిక



న్యూఢిల్లీ: ప్రముఖ మెసెంజర్ యాప్ వాట్సాప్ నూతన ప్రైవసీ పాలసీని జనవరి 4న తీసుకువచ్చిన సంగతి మనకు తెలిసిందే. ఈ కొత్త నిబంధనలకు అంగీకరించకపోతే వాట్సాప్ అకౌంట్ తొలగిస్తామని ప్రకటించింది. దీంతో ఇన్‌స్టాంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్‌కు కేంద్ర ఐటీ శాఖ గట్టి హెచ్చరికలు జారీచేసింది. "భారతీయ వినియోగదారుల సమాచార గోప్యత, డేటా భద్రతను గౌరవించాలని" కోరుతూ వాట్సాప్ కొత్తగా తీసుకొచ్చిన ప్రైవసీ పాలసీ నిబంధనలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం వాట్సాప్ హెడ్ ??విల్ క్యాత్‌కార్ట్‌కు లేఖ రాసింది. నిబంధనలకు అంగీకరించకపోతే వాట్సాప్ అకౌంట్ తొలగిస్తామనే సందేశాన్ని ప్రభుత్వం తీవ్రంగా తప్పుబట్టింది. ఈ సందర్భంగా జస్టిస్ కేఎస్ పుట్టస్వామి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా(2017) కేసును ప్రస్తావించింది. ప్రజల ప్రైవసీ, అంగీకార సూత్రాలకు విలువ ఇవ్వాలనే సుప్రీంకోర్టు తీర్పును వాట్సాప్ దృష్టిలో ఉంచుకోవాలని స్పష్టం చేసింది. వాట్సాప్, ఫేస్‌బుక్‌లకు ఇండియాలో 40 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. ఇప్పుడు రెండింటి యూజర్ల డేటాను సేకరిస్తే అది దేశంలోని చాలా మంది పౌరుల ప్రైవసీకి భంగం కలిగించినట్లే అవుతుందని ఆ లేఖలో ఐటీ శాఖ అభిప్రాయపడింది. డేటా షేరింగ్ ప్రోటోకాల్స్, వ్యాపార పద్ధతుల గురించి మరిన్ని వివరాలను కోరుతూ ప్రభుత్వం వాట్సాప్‌కు ప్రశ్నపత్రాన్ని పంపింది. ఇది భారతీయ వినియోగదారుల నుండి అప్లికేషన్ సేకరించే డేటా యొక్క ఖచ్చితమైన సమాచారాన్ని కోరింది.

# తప్పుడు కేసులకు భయపడం : దేవినేని ఉమ

పమిడిముక్కల: కృష్ణా జిల్లా పమిడిముక్కల పోలీస్‌స్టేషన్ నుంచి తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విడుదలయ్యారు. మంత్రి కొడాలి నాని వ్యాఖ్యలకు నిరసనగా గొల్లపూడిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద దీక్ష చేపట్టేందుకు సిద్ధమైన ఉమాను పోలీసులు అరెస్ట్ చేసి పమిడిముక్కల స్టేషన్‌కు తరలించారు. విడుదలైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ కొడాలి నానిపై విమర్శలు చేశారు.

కొడాలి నానికి చదువుతోపాటు సంస్కారం కూడా లేదని దేవినేని ఉమ వ్యాఖ్యానించారు. బాధ్యతారాహిత్యంగా, సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. పెద్ద వయసు అని కూడా చూడకుండా తెదేపా అధినేత చంద్రబాబుతో పాటు పార్టీ నేతలను ఆడిపోసుకుంటున్నారని మండిపడ్డారు. గొల్లపూడిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తాను నిరసన దీక్ష చేపడతానంటే వందలాది మంది పోలీసులు తమను ఈడ్చుకుంటూ తీసుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సీఎం జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

"మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డిని ఎవరు చంపారు? సీబీఐ విచారణ కోరి ఎందుకు పారిపోయారు?" తదితర ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నారన్నారు. "ప్రశ్నిస్తే చంపేస్తారా?మంత్రుల బూతులకు, తప్పుడు కేసులకు తెదేపా కార్యకర్తలు భయపడరు. ఎట్టి పరిస్థితుల్లోనూ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తాం. జిల్లా నాయకులందరం కలిసి వైకాపా దుర్మార్గాలను అరికడతాం" అని దేవినేని ఉమ చెప్పారు.

# సమతుల సూత్రాలు



మహిళలు సమతుల ఆహారాన్ని వేళ ప్రకారం తీసుకుంటూ, శారీరక వ్యాయామానికి సరైన ప్రాధాన్యమిస్తూ ఉంటే అధికబరువు సమస్యే దరిచేరదు. అయితే, చాలామందికి ఆహారం తీసుకోవడంలో సరైన ప్రణాళిక ఉండదు. దాంతో అధిక బరువుతో పాటు అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారన్నది పోషకాహార నిపుణుల అభిప్రాయం. ఆహార ప్రణాళికకు నిపుణులు అందిస్తున్న 5 సూత్రాలు..

భావోద్వేగాల ప్రభావం ఆరోగ్యం మీద చూపుతుంది. ఇలాంటి సమయాల్లో ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం, లేదా అసలు తీసుకోకపోవడం జరుగుతుంటుంది. మానసిక ఒత్తిడి అదుపులో లేకపోతే ఆహారం మీద అదుపు ఉండదు. అనారోగ్యకరమైన ఆహారం మరింత మానసిక ఒత్తిడికి దారి తీస్తుంది. ఇదొక విషవలయంగా మనిషిని వేధిస్తూనే ఉంటుంది.

మనిషి తన అవసరాలకు అనుగుణంగా ఆహారం తీసుకోవాలి. ఆ ఆహారపదార్థాలు సరియైనపాళ్ళలో వుండాలి. అవి ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన శక్తినీ, అమినో ఆమ్లాలనీ, విటమిన్లనీ, లవణాలనీ, కొవ్వునీ, పిండి పదార్థాలనీ ఇవ్వగలిగి వుండాలి. ఇటు వంటి ఆహారాన్ని సమతుల్య ఆహారం అంటాం. ఆహారపదార్థాలు సరియైన పాళ్ళలో లేక పోతే... అంటే- కొన్ని పదార్థాలు ఎక్కువైనా, తక్కువైనా అందులోని సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉంది. అయితే మనం రోజూ తినే ఆహారాన్నే కొద్దిగా మార్పులు, చేర్పులతో సమతుల్యంగా మలచుకోవచ్చు. సమ తుల్య ఆహారం కన్నా ఆరోగ్యకరమైనదీ, పుష్టికరమైనదీ సాధారణ శ్రమ చేస్తూ జీవనం సాగించే వారికి ఈ విధమైన ఆహారం సమతుల్యంగా ఉండవచ్చు.ఇందుకోసం నిపుణులు అందిస్తున్న పంచ సూత్రాలను చూద్దామా...

**1.ఆహార ప్రణాళిక:**

డైట్ ప్లాన్ సరిగ్గా ఉండాలి కదా అని ఒకే తరహా ఆహారంతో సరిపెట్టేయకూడదు. దీని వల్ల ఆ ప్రణాళిక సవ్యంగా నడవదు. కొన్ని రకాల పదార్థాలు మరికొన్నింటితో కలిపితే రుచిగానే కాదు, ఆరోగ్యానికీ మేలు కలుగుతుంది. అయితే, ఏ పదార్థాలు కలిపితే శరీరానికి మంచిది అనేవి తెలిసుండటం ముఖ్యం. ఉదాహరణకి- చేపలు ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని చాలామందికి తెలుసు. అయితే, చేపలను కూరల రూపకంగానే కాకుండా ఆవిరి మీద ఉడికించి, గ్రిల్ చేసి, ఇతర కూరగాయల సలాడ్స్‌తో తీసుకోవచ్చు.

**2.ఎంపిక ప్రధానం:**

లక్ష్యం వైపుగానే ఆహారపు అలవాట్లు ఉండాలి. మనకు నచ్చనిదె%నా ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాన్ని కూడా మెల్ల మెల్లగా మొదలుపెట్టి శరీరానికి అలవాటు చేయవచ్చు. దీని వల్ల లక్ష్యానికి త్వరగా చేరువకావచ్చు.

**3.భాగస్వామి ఎంపిక:**

కుటుంబంలోనో, స్నేహితుల్లోనో, సహోద్యోగుల్లోనూ.. మీలాగే ఆహారనియమాలు పాటించే వ్యక్తిని ఈ నియమాల్లో భాగస్వామిగా ఎంచుకోండి. దీని వల్ల ఆహార నియమాలను పాటించడంలో ప్రోత్సాహం ఉంటుంది. వాయిదా వేసే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. వాయిదా వేసినా తిరిగి కొనసాగించే ధోరణి ఈ పద్ధతిలో ఎక్కువ.

**4.కితాబు ఇచ్చేసుకోకండి:**

మీకు మీరుగా నేను చాలా బాగా ఆహార నియమాలు పాటించగలనుఅనే కితాబు ముందే ఇచ్చుకోకండి. ఎప్పుడె%నా నియమాలకు విరుద్ధంగా ఉన్నప్పుడు మిమ్మల్ని మీరు తిట్టుకునే అవకాశం ఉంటుంది. ఈ విధానం వల్ల మీ ప్రణాళిక కూడా పూర్తిగా మూలన పడే అవకాశమూ ఉంది. అందుకే, ప్రతి రోజూ ఈరోజును కొత్తగా, ఇంకా మరింత ఆరోగ్యకరమైన ఆహార నియమాలతో ప్రారంభిస్తాను అనుకోండి.

**5.ఒత్తిడిని అదుపులో ఉంచండి:**

భావోద్వేగాల ప్రభావం ఆరోగ్యం మీద చూపుతుంది. ఇలాంటి సమయాల్లో ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం, లేదా అసలు తీసుకోకపోవడం జరుగుతుంటుంది. మానసిక ఒత్తిడి అదుపులో లేకపోతే ఆహారం మీద అదుపు ఉండదు. అనారోగ్యకరమె%న ఆహారం మరింత మానసిక ఒత్తిడికి దారి తీస్తుంది. ఇదొక విషవలయంగా మనిషిని వేధిస్తూనే ఉంటుంది. అందుకని మానసిక ఒత్తిడిని అదుపులో ఉంచుకొని, నియమాల అమలు సక్రమంగా జరిగేలా చూడాలి.

**సమతుల్య ఆహారం:**

1. బియ్యం - 520 గ్రా, 2. పప్పుధాన్యాలు - 50గ్రా 3. ఆకుకూరలు - 40గ్రా, 4. కూరగాయలు - 70 గ్రా, 5. దుంపలు - 60 గ్రా, 6.పాలు - 200 గ్రా, 7. నూనెలు - 45 మి.లీ, 8. చక్కెర, బెల్లం - 35 గ్రా. అయితే -న్యూట్రీషన్ మన ఆరోగ్యానికి సరిపోయే సమగ్ర ఆహారం సూచిస్తారు.

పప్పు ధాన్యాలకు బదులుగా రెండుకోడి గ్రుడ్లు లేదా 50 గ్రాముల మాంసం, చేప సమానపోషక విలువలు కలిగి వుంటాయి. కొద్దిగా మార్పులతో ఈ రకమైన పాళ్ళఆహారం తీసుకుంటే అది సమతుల్య ఆహారానికి దగ్గరగా వుంటుంది. సమతుల్య ఆహారంలోకి వివిధ అంశాల పోషక విలువలు తెలుసుకోవలసిన అవసరం చాలా వుంది.

**ఆకుకూరలు - కూరగాయలు:**

సమతుల్యఆహారంలో ఇవి అత్యంత విలువైన భాగాలు. పచ్చ టి తాజా ఆకుకూరల్లో, కూరగాయల్లో బి, సి, కె. విటమిన్లు, ఇను ము, కాల్షియం తదితరాలు పుష్కలంగా వుంటాయి. వీటి లో ప్రోటీన్లు, పిండి పదార్థాలూ, కొవ్వులు ఉండవు. అ యితే ఆకుకూరల్లో వుండే పీచుపదార్థం ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. అవసరానికి మించి లావుగా వున్నవాళ్లు తమ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయల్ని ఎక్కువచేయడం ద్వారా ఆహారాన్ని క్రమబద్ధం చేసుకోవచ్చు.

# పెడీక్యూరితో పాదాలకు అందం



ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో దూరం నడుస్తుంటాం. దాంతో పాదాలు ఎంతో అలసిపోతుంటాయి. అంతేకాకుండా కొంతమందికి పాదాలు పగిలి నలుగురిలో కలిసినప్పుడు ఆ పాదాలను దాచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అలాకాకుండా వాటిపై కొంచెం శద్ధతీసుకుంటే ఎంతో అందంగా తయారవుతాయి. అప్పుడు ఇతరుల ముందు పాదాలను దాచుకునే దుస్థితి రాదు. మీ పాదాలను అందంగా మలుచుకునేందుకు కొన్ని చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం...అందమంటే ముఖము చక్కగా ఉంటే చాలదు. పాదాలను కూడా అందంగా ఉండాలని కోరుకుంటున్నారు నేటి ఆధునిక యువతులు. వీరి అభిలాషకు తోడుగా నగరాలలో అనేక పెడీక్యూర్ సెంటర్లు వెలిశాయి. కానీ, ఇంట్లోనే ఉండి కొన్ని చిట్కాలను పాటిస్తే సెంటర్లకు పోకుండా మనమే మన పాదాలను అందంగా చేసుకోవచ్చు.

**కాలంతో పనిలేదు...**

పాదాలను ఎండాకాలంలోనే సంరక్షించుకోవాలనే రూలేంలేదు. అన్ని కాలాల్లోనూ శ్రద్ధతీసుకున్నప్పుడే అవి అందంగా తయారవుతాయి. అందుకోసం ఇంట్లోనే తయారుచేసుకునే పదార్థాలతోపాటు, కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వారానికి ఒక అరగంట సమయం మీ పాదాలకోసం కేటాయిస్తేచాలు అందమె%నా పాదాలు మీసొంతం. రోజుకు కొన్ని నిమిషాలు మీ పాదాలపై మీ దృష్టి సారించాలి.

**స్మూత్‌గా తయారవుతుంది...**

ఒక ప్లాస్టిక్ బౌల్‌లో గోరువెచ్చని నీటిలో సాఫ్ట్‌నెస్ కోసం కొన్ని చుక్కల 'చామోమైల్' వేయాలి. తరువాత పాదాలను అందులో పదినిమిషాల పాటు అందులో ఉంచాలి. తరువాత తీసి టవల్‌తో తుడిచేస్తేచాలు మీ పాదాలు ఎంతో నునుపుగా తయారవుతాయి. ప్యూమిక్ స్టోన్‌ను నీటిలో ఒక నిమిషం పాటు ఉంచి ఆ రాయితో పాదాల చర్మాన్ని సున్నితంగా రుద్దాలి. అప్పుడు చర్మంపై ఉండే మృతకణాలు చనిపోయి సాఫ్ట్ అండ్ స్మూత్‌గా తయారవుతాయి. మాయిశ్చరె%జింగ్‌క్రీమ్‌గానీ, ఆయిల్‌తో గానీ మీ పాదాలన మర్ధనా చేసుకుంటే మీ పాదాలకు విశ్రాంతి కలుగుతుంది. అంతేకాకుండా తిరిగి ఉత్తేజంగా తయారవుతుంది.

**అపుడే అందం వస్తుంది...**

మీరు కాలిగోళ్లకు పాలిష్ వేయాలను కున్నప్పుడు ముందుగా గోరును శుభ్రపరుచుకోవాలి. ఇందుకోసం నెయిల్‌పాలిష్ రియూవర్‌ను ఉపయోగించవచ్చు. రిమూవర్‌ను ఉపయోగించిన తరువాత టవల్‌తో పూర్తిగా శుభ్రపరిచిన తరువాతే పాలిష్ వేసుకోవాలి. అప్పుడే అందం వస్తుంది. పాలిష్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ చర్మానికి తాకకుండా చూసుకోవాలి.

లేదంటే ఎంతో కష్టపడి వేసుకున్నా అందంగా కనిపించదు. ఈ విషయ గుర్తించుకోవాలి. ఎందుకంటే చాలా మంది నెయిల్ పాలిష్ వేసుకుంటే చుట్టుపక్కల చర్మానికి కూడా పెయింట్ అయివుంటుంది. నెయిల్ పాలిష్‌ను రిమూవ్ చేసేటప్పుడు కూడా జాగ్రత్తగా చేయాలి. ఇలా వారానికి ఒక సారి మీపాదాలపై శ్రద్ధుఉంచితే అందమైన పాదాలు మీ సొంతం అవుతుంది.

# ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదు..

## ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



తాడేపల్లి: రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రత్యేక హోదా, పోలవరం తదితర అంశలపై చర్చించేందుకే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ పర్యటన వెనుక ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పోలవరం నిధులు వంటి అంశాలపై మాత్రమే సీఎం జగన్ అమిత్ షాను కలుస్తారని వివరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేయటంపై ఆయన స్పందిస్తూ..

తాము బలహీనులము కాదని, అలాగే తమ బలాన్ని ఎక్కువగా అంచనా వేసుకోవడం లేదని ప్రతిపక్షాలకు చురకలంటించారు. రాజకీయ పార్టీగా తమకంటూ ప్రత్యేక విధి విధానాలు ఉన్నాయని స్పష్టతనిచ్చారు. మరోవైపు కొడాలి నాని, దేవినేని ఉమ ఎపిసోడ్‌లో పూర్తి బాధ్యత టీడీపీదేనని పునరుద్ఘాటించారు. టీడీపీ నేతలు పదే పదే ఒకే అబద్ధాన్ని చెప్పి నిజం చేయాలని చూస్తున్నారని, వారి తాటాకు చప్పుల్లకు తామేమాత్రం వెరవమని హెచ్చరించారు. దేవాలయాలపై దాడుల వెనుక ఎవరి హస్తం ఉందో, రాష్ట్ర ప్రజలకు ఇదివరకే స్పష్టత వచ్చిందని పేర్కొన్నారు.

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో హైకోర్ట్ విభజన అంశం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉందని సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. రాజధాని భూముల్లో జరిగిన ఇన్‌సైడ్ ట్రేడింగ్‌పై సీబీఐ విచారణ కొనసాగుతుందని, త్వరలో నిజాలు నిగ్గు తేలుతాయని పేర్కొన్నారు. ఇందులో కిలారి రాజేష్ కేసు ఓ చిన్న విషయం మాత్రమేనని, త్వరలో పెద్ద తలకాయలు బయటకు వస్తాయని ఆయన పేర్కొన్నారు.

# గుడివాడ టూ టౌన్ ఎస్సై బలవన్మరణం



కృష్ణా : ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా గుడివాడలో విషాదం చోటుచేసుకుంది. గుడివాడ టూ టౌన్ ఎస్ఐ పిల్లి విజయ్‌కుమార్ బలవన్మరణానికి పాల్పడ్డారు. తన అపార్ట్‌మెంట్‌లో ఉరి వేసుకుని విజయ్‌కుమార్ ఆత్మహత్య చేసుకున్నారని పోలీస్ వర్గాలు తెలిపాయి. విజయ్‌కుమార్ మృతికి వివాహేతర సంబంధమే కారణమంటూ సహచర సిబ్బంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అతడికి రెండు నెలల కిందటే వివాహమైంది. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరుకు చెందిన విజయ్ కుమార్ 2012 బ్యాచ్ ఎస్సై. హనుమాన్ జంక్షన్‌లో తొలి బాధ్యతలు చేపట్టాడు.

అయితే నూజివీడుకు చెందిన బ్యూటీషియన్‌తో వివాహేతర సంబంధం ఉందనే ఆరోపణలతో విజయ్ కుమార్ అప్పట్లో సస్పెండయ్యాడు. సస్పెన్షన్ ఎత్తివేసిన తర్వాత తిరిగి విధుల్లో చేరిన విజయ్కుమార్ గుడివాడ సబ్ డివిజన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా బాధ్యతలు నిర్వహించారు. అయితే ఏలూరుకు చెందిన మహిళతో మూడు నెలల కిందట వివాహమైంది. భార్యను కాపురానికి తీసుకురాకుండా బ్యూటీషియన్‌తో కలిసి ఆయన ఒక అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. బ్యూటిషన్ ఒత్తిడి వల్లే విజయ్ కుమార్ మృతి చెందినట్లు కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. విజయ్ కుమార్ మృతదేహాన్ని గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. విజయ్కుమార్ మరణవార్త తెలుసుకున్న సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది, ఏరియా ఆసుపత్రికి చేరుకొని కన్నీటి పర్యంతమవుతున్నారు

# భారత్ చిరస్మరణీయ విజయం..

## భారత క్రికెట్ చరిత్రలో నిలిచిపోయే విజయమిది



బ్రిస్బేన్: టీమ్ఇండియా చరిత్ర సృష్టించింది. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా గబ్బా వేదికగా జరిగిన నాలుగో టెస్టులో ఘన విజయం సాధించింది. దీంతో 2-1 తేడాతో సిరీస్ కైవసం చేసుకుంది. ఆస్ట్రేలియా గడ్డపై వరుసగా రెండో సారి ట్రోఫీ గెలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా నిర్దేశించిన 328 పరుగుల లక్ష్యాన్ని భారత్ 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. చివర్లో రిషభ్ పంత్ (89నాటౌట్‌బీ 138 బంతుల్లో 9%ఇ4, 1ఇ%6), వాషింగ్టన్ సుందర్(22) కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టుకు చిరస్మరణీయ విజయం అందించారు.

**ఆదిలో నెమ్మదిగా ఆడినా..**

4/0 ఓవర్‌నైట్ స్కోర్‌తో మంగళవారం ఐదోరోజు ఆట కొనసాగించిన టీమ్ఇండియా ఆదిలోనే ఓపెనర్ రోహిత్ శర్మ(7) వికెట్ కోల్పోయింది. అనంతరం శుభ్‌మన్ గిల్ (91బీ146 బంతుల్లో 8-4,2-6), పుజారా(56బీ 211 బంతుల్లో 7-4) జాగ్రత్తగా ఆడారు. వీరిద్దరూ మరో వికెట్ పడకుండా తొలి సెషన్‌ను పూర్తి చేశారు. అప్పటికి టీమ్ఇండియా స్కోర్ 83/1గా నమోదైంది. భోజన విరామం తర్వాత ధాటిగా ఆడిన గిల్ శతకానికి చేరవలో ఉండగా లైయన్ బౌలింగ్‌లో స్మిత్ చేతికి చిక్కాడు. దీంతో 114 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటికే కెప్టెన్ అజింక్య రహానె(24) పెవిలియన్ చేరాడు. కమిన్స్ బౌలింగ్‌లో పైన్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆపై రెండో సెషన్ పూర్తయ్యే సమయానికి భారత్ 183/3తో నిలిచింది.

**పంత్, సుందర్ మెరుపు బ్యాటింగ్..**

ఇక మూడో సెషన్‌లో టీమ్ఇండియా విజయానికి 144 పరుగులు చేయాల్సి ఉండడంతో మ్యాచ్ డ్రాగా ముగుస్తుందని అంతా అనుకున్నారు. పుజారా, పంత్ ఆ విధంగానే ఆడారు. వారిద్దరూ వికెట్ కాపాడుకోవడానికే ప్రాధాన్యమిచ్చారు. అయితే, జట్టు స్కోర్ 228 పరుగుల వద్ద పుజారా నాలుగో వికెట్‌గా వెనుదిరిగాడు. కాసేపటికే మయాంక్ అగర్వాల్ (9) స్వల్ప స్కోరుకు పెవిలియన్ చేరాడు. అప్పటికి టీమ్ఇండియా 265/5 స్కోర్‌తో నిలిచింది. దీంతో ఒక్కసారిగా మ్యాచ్ ఆసక్తికరంగా మారింది.

ఈ నేపథ్యంలోనే భారత్ విజయానికి 62 పరుగులు అవసరమైన వేళ పంత్‌తో జోడీకట్టిన వాషింగ్టన్ సుందర్(22బీ 29 బంతుల్లో 2-4,1-6) ధాటిగా ఆడాడు. పంత్ సైతం బౌండరీలు బాదడంతో టీమ్ఇండియా విజయానికి చేరువైంది. ఈ క్రమంలోనే సుందర్, శార్దూల్ ఠాకూర్ స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. అప్పటికే భారత్ గెలుపు ఖాయమైంది. హేజిల్‌వుడ్ వేసిన 97వ ఓవర్ చివరి బంతికి బౌండరీ కొట్టిన పంత్ భారత్‌కు ఎప్పటికీ గుర్తుండిపోయే విజయాన్ని అందించాడు. దీంతో పంత్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

## బీసీసీఐ భారీ నజరానా

బ్రిస్బేన్‌లోని గబ్బాలో టీమిండియా చారిత్రక విజయంపై అటు విశ్వవ్యాప్తంగా టీమిండియా క్రికెటర్లపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఇటు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కూడా భారీ నజరానా ప్రకటించింది. గబ్బాలో ఆస్ట్రేలియా 32 సంవత్సరాల అజేయ చరిత్రకు చెక్ పెట్టిన టీమిండియా సంచలన విజయానికి భారీ గిఫ్ట్ ప్రకటించింది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని చేజిక్కించుకున్న టీమిండియా ఆటగాళ్లకు రూ.5 కోట్ల టీమ్ బోనస్‌ను ప్రకటించింది బీసీసీఐ.

ఈ విషయాన్ని బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ, కార్యదర్శి జే షా ట్వీట్ చేశారు. గబ్బాలో జరిగిన సిరీస్ ఆఖరి టెస్టులో అజింక్యా రహానె నేతృత్వంలోని భారత్ టీం 3 వికెట్ల తేడాతో నెగ్గిన టీమిండియా.. ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 2-1తేడాతో కైవసం చేసుకున్నసంగతి తెలిసిందే. భారత క్రికెట్ చరిత్రలో ఇదో అద్భుత విజయం అని, ఆస్ట్రేలియాకు గడ్డపై టెస్ట్ సిరీస్ గెలవడం అపూర్వమని బీసీసీఐ అధ్యక్షుడు గంగూలీ పేర్కొన్నారు. ఈ విజయాన్ని ఎన్నటికీ మరిచిపోలేమంటూ జట్టులోని ప్రతి ఆటగాడిని గంగూలీ ప్రశంసించారు. టీమిండియా ఆటగాళ్లకు బీసీసీఐ బోనస్‌గా 5 కోట్లు ప్రకటించింది. భారత క్రికెట్‌కు ఇవి ప్రత్యేకమైన క్షణాలు. భారత జట్టుఅద్భుత నైపుణ్యాన్ని, ప్రతిభను ప్రదర్శించిందంటూ కార్యదర్శి జే షా తన ట్వీట్ చేశారు.

## ఆసీస్ 32 ఏళ్ల విజయ చరిత్రకు బ్రేక్

# వినియోగదారుల మనస్సు తెలుసుకునేందుకే ప్రజాభిప్రాయ సేకరణ

## - ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి




విశాఖపట్టణం : విద్యుత్ వినియోగదారుల మనస్సు తెలుసుకునేందుకు.. వారి నుంచి సూచనలు సలహాలు తీసుకొని సరైన విధానాలు రూపొందించడానికే బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టామని ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి అన్నారు. విశాఖపట్నం గురుద్వారా దరి ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో రెండో రోజైన మంగళవారం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ఆయన మాట్లాడారు. గత ఏడాది కాలంగా తీసుకున్న నిర్ణయాలను వివరించారు. బహుశా దేశంలో మనమే ఇలాంటి కార్యక్రమం చేపడుతున్నాము.. దీని ద్వారా వినియోగదారుల విశ్వాసాన్ని మరింత చూరగొనగలమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కరోనా (COVID-19) మహమ్మారిని దృష్టిలో ఉంచుకొని వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా మూడు విద్యుత్ పంపిణీ సంస్థల (ఏపీఈపీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్) కు సంబంధించిన బహిరంగ విచారణలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విశాఖపట్నం నుంచే నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. విద్యుత్ సంస్థల ప్రతిపాదనలకు వినియోగదారులు స్పందన, చట్టం ప్రకారం ఎంతమేరకు చేయగలం అనే అంశాలను పరిశీలించి వినియోగదారులకు ఎంతవరకు లబ్ది చేకూర్చగలం అనేది నిర్ణయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా విద్యుత్ పంపిణి సంస్థలు ఆర్థికంగా బలహినపడకుండా, వినియోగదారులపై భారం పడకుండా టారిఫ్ రూపొందిస్తామన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ వినియోగదారుల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా మరోవైపు విద్యుత్ పంపిణి సంస్థల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేలా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి తీసుకున్న నిర్ణయాలను ఆయన వివరించారు. విద్యుత్ పంపిణీ సంస్థల పనితీరును మెరుగుపరిచేందుకు విద్యుత్ సరఫరా నాణ్యత, నిరంతర సరఫరాలలో పారదర్శకతను పెంపొందించడానికి వారు సాధించిన స్టాండర్డ్స్ ఆఫ్ పెర్ఫార్మన్సెస్ (SoP) లను కమిషన్ వెబ్ సైట్‌లో వారం క్రితమే ఉంచామని వీటిని మూడు నెలలకు ఒకసారి సంస్థలు అమలుచేస్తున్న ఫలితాలను వినియోగదారులు తెలుసుకొనేందుకు ఏపీఈఆర్సీ వెబ్ సైట్‌లో పొందుపరుస్తామని తెలిపారు. 2020-21 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ సేకరణ ప్రణాళికలో పీపీఏలు (పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు) లేని విద్యుత్ ప్లాంట్లను చేర్చలేదని, అటువంటి విద్యుత్ ప్లాంట్ల నుంచి కమీషన్ విద్యుత్ కొనుగోళ్లను ప్రత్యేక ఆదేశాల ద్వారా అనుమతించడం వల్ల విద్యుత్ పంపిణి సంస్థలకు దాదాపుగా రూ.200 కోట్లు ఆదా అయ్యిందన్నారు. అవినీతిని నియంత్రించడానికి విద్యుత్ పంపిణి సంస్థల యొక్క అన్ని కార్యాలయాలలో ఫిర్యాదు పెట్టెలను ఏర్పాటు చేయించామన్నారు. 53మంది అభ్యంతరదారులు తమ అభ్యంతరాలు, సూచనలు, అభిప్రాయాలను తెలియచేసేందుకు ఈ సందర్భంగా నమోదు చేసుకున్నారని ఈ మూడు రోజులూ వారి నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు.

దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 46 మంది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని తమ అభ్యంతరాలను, సూచనలను, అభిప్రాయాలను తెలియచేశారని తెలిపారు. వినియోగదారులు తమ దృష్టికి తీసుకువచ్చిన అభ్యంతరాలను, వాటిపై విద్యుత్ పంపిణి సంస్థల సిఎండిలు సదస్సు మూడవరోజున ఇచ్చే సమాధానాలను పరిగణనలోనికి తీసుకొని ఏపీఈఆర్సీ టారిఫ్ ను నిర్ణయిస్తుందన్నారు.

కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ సీఎండీ నాగలక్ష్మి.ఎస్, ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ హెచ్.హరనాధరావు, ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ జె.పద్మజనార్ధనరెడ్డి, ఏపీఈఆర్సీ సెక్రటరీ సి.రామకృష్ణ, ఇంధనశాఖ డిప్యూటీ సెక్రటరీ బి.ఏ.వి.పి.కుమార్ రెడ్డి, విద్యుత్ పంపిణి సంస్థల డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి ఒంటి గంట వరకు, 2.00 నుంచి సాయంత్రం 4.30 వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని విద్యుత్ వినియోగదారులు http://www.eliveevents.com/apercpublichearing/ లింకు ద్వారా ప్రత్యక్ష ప్రసారం (లైవ్ స్ట్రీమింగ్) పొందవచ్చు.



## విశాఖ చేరుకున్న రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి శంకర్ నారాయణ



విశాఖపట్నం : రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి శంకర్ నారాయణ మంగళవరం విశాఖ విమానశ్రయానికి చేరుకున్నారు.

ఈమేరకు విమానశ్రయానికి చేరుకున్న ఆయనకి పార్టి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. విశాఖ విమానశ్రయానికి చేరుకున్న మంత్రి శంకర్ నారాయణ ఎన్ .ఎస్ .టి .ఎల్ దరి ఆర్ .అండ్. బి కూడలి వద్ద నున్న హొటల్ మారియట్ కు బయలుదేరి వెళ్ళారు.

# రేషన్ సరుకుల రవాణా ట్రక్కుల పంపిణీ

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ కోన శశిధర్

విశాఖపట్నం : రేషన్ సరుకులు ఇంటి వద్దకే సరఫరా చేయడానికి ఉద్దేశించిన మినీ ట్రక్కులను ఈనెల 21వ తేదీన ప్రారంభించనున్న సందర్భంగా పౌరసరఫరాల శాఖ కమిషనర్ కోన శశిధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్లతో కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్లోని ఎన్ ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ మాట్లాడుతూ వచ్చే నెల ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఇంటి వద్ద కే నిత్యావసర సరుకులు పంపిణీకి చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం 9260 మొబైల్ యూనిట్లు అదే సంఖ్యలో అధునాతన తూనిక యంత్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాల్లో నిర్వహించే ట్రక్కుల పంపిణీ కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు తిలకించేలా ఏర్పాట్లు చేయాలన్నారు.

ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కార్యక్రమం విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖ అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 820 మినీ ట్రక్కులు ఏర్పాటు చేయడం జరిగిందని, మినీ ట్రక్కుల ప్రారంభోత్సవానికి సంబంధించి బుధవారం లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం పర్యవేక్షించడానికి ఒక డిప్యూటీ కలెక్టర్ ని నియమించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమాలను డ్రోన్ కెమెరా ద్వారా ప్రత్యక్ష ప్రసారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఏపీలో కొత్తగా 179 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో 39,099 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 179 కేసులు నిర్ధారణ కాగా.. ఒక్కరు ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల సంఖ్య 8,86,245కి చేరింది. తాజా మరణాలతో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 7,142 మంది బాధితులు మృతి చెందారు. ఒక్కరోజు వ్యవధిలో రాష్ట్రంలో 231 మంది పూర్తిగా కోలుకోగా.. ఇప్పటివరకు రాష్ట్రంలో కోలుకున్న వారి సంఖ్య 8,77,443కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 1,660 యాక్టివ్ కేసులున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది.

ఇప్పటివరకు రాష్ట్రంలో 1,26,43,313 కరోనా సాంపుల్స్‌ని పరీక్షించినట్లు ఆరోగ్య శాఖ బులెటిన్‌లో వెల్లడించింది.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com